ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ఈ కలదు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శనివారం 28 మార్చి 2026 | సంపుటి: 28 సంచిక: 07
Saturday 28 march 2026 | Vol.No 28 Issue No .07
హైదరాబాద్ Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# కమనీయం..సీతారామ కళ్యాణం

- మిథిలా మండపంలో కన్నుల పండువగా కళ్యాణోత్సవం
- పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు
- రామనామంతో మార్మోగిన భద్రాద్రి.. భారీగా హాజరైన ప్రజలు
- పలవురు మంత్రులు, ప్రముఖుల రాక







భద్రాచలం,మార్చి 27 : శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్ఛారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల మిగతా 2లో..

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

- మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలి
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్



న్యూఢిల్లీ,మార్చి 27 : కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని, ప్రధానంగా మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు సిజెఐ గతవారం 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖ రాశారని సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. న్యాయవ్యవస్థలో జడ్జీల ఖాళీల భర్తీ విషయాన్ని, ధర్మాసనాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన అవసరముందని లేఖలో మిగతా 2లో..

## తెలంగాణలో సమృద్ధిగా పెట్రో నిల్వలు

- గణాంకాలు విడుదల చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,మార్చి 27 :తెలంగాణ రాష్ట్రంలో ఇంధన సరఫరాకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేస్తూ ప్రభుత్వం తాజా నివేదికను విడుదల చేసింది. మార్చి 27నాటి అధికారిక గణాంకాల ప్రకారం, రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు డిమాండ్ కంటే అత్యధికంగా అందుబాటులో ఉన్నాయని స్పష్టమైంది. సాధారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ అవసరమయ్యే ఇంధన పరిమాణం కంటే మార్చి 26వ తేదీన జరిగిన సరఫరా దాదాపు రెండింతలు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది రవాణా రంగం, సామాన్య మిగతా 2లో..





## హైదరాబాద్‌లో శ్రీరామనవమి శోభాయాత్ర

- యాత్రను ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- బందోబస్తు పర్యవేక్షించిన సిపి సజ్జనార్

హైదరాబాద్,మార్చి 27 : హైదరాబాద్ నగరంలో శ్రీరామ నవమి శోభాయాత్రను గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రారంభించారు. సీతారాంబాగ్ ఆలయం నుంచి సుల్తాన్ బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల వరకు ఇది కొనసాగనుంది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. ఏళ్ల తరబడి నగరంలో శ్రీరామ శోభాయాత్ర ఉత్సవాన్ని ఘనంగా మిగతా 2లో..

## పశ్చిమాసియా యుద్ధంతో ఇంధన సరఫరాలో సమస్యలు

- సమస్యలను పర్యవేక్షించేందుకు రాజ్‌నాథ్ నేతృత్వంలో కమిటీ
- పెట్రో ధరలపై ఎక్సైజ్ సుంక్ తగ్గించిన కేంద్రం
- పెట్రోల్‌పై రూ.13, డీజిల్‌పై 10 తగ్గిస్తూ ఆదేశం



న్యూఢిల్లీ,మార్చి 27 : పశ్చిమాసియాలో యుద్ధంతో దేశంలో గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న మిగతా 2లో..

## మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

- తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ హెచ్చరిక



హైదరాబాద్,మార్చి 27: వేసవి భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కాస్త ఉపశమనం కలిగించే వార్తను అందించింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సతమతమవుతున్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు మిగతా 2లో..

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

- 25న పార్టీ పేరును,జెండాను, ఎజెండాను ప్రకటిస్తా
- మేడ్చెల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా
- శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన



నిజామాబాద్,మార్చి 27 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు మిగతా 2లో..

## నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు

- సిఎం రేవంత్ సహా పలువురు స్టార్ క్యాంపెయినర్లు



న్యూఢిల్లీ,మార్చి 27 : నాలుగు రాష్ట్రల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రచారాన్ని విస్తృతం చేస్తోంది. మూడు రాష్ట్రాలకు సంబంధించి స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విడుదల చేశారు. ఒక్కో రాష్ట్రానికి మిగతా 2లో..

## గొల్లపల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కెటిఆర్



మిగతా 2లో..

## పారాక్వాట్ గడ్డి మందును నిషేధించండి

- దీంతో ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి
- పొలాలు, నీరు కలుషితం అవుతున్నాయి
- లోక్‌సభలో వరంగల్ ఎంపి కడియం కావ్య డిమాండ్



న్యూఢిల్లీ,మార్చి 27 : పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు)పై పూర్తి నిషేధం విధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో డిమాండ్ చేశారు. శుక్రవారం పార్లమెంట్ జీరో అవర్‌లో ఆమె ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఈ రసాయనం వల్ల మిగతా 2లో..

## ఇంధనంపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు

- ప్రధానికి చంద్రబాబు, లోకేశ్ అభినందనలు



అమరావతి,మార్చి 27 : పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపును ఏపీ స్వాగతిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్ల సమయంలో నాయకత్వ పటిమ బయటపడుతుందన్నారు. క్లిష్టపరిస్థితుల్లో దేశానికి స్థిరత్వం కల్పిస్తున్న మోదీ నేతృత్వం దేశానికి ఓ వరమన్నారు. అనేక దేశాలు ఇంధన ధరల భారం ప్రజలపై మోపుతున్నాయి. భారత్ మాత్రం ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటోంది. ఇది ఎన్డీయే ప్రభుత్వ ప్రజా ప్రాధాన్యానికి నిదర్శనం అని చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. పెట్రోల్, డీజిల్‌పై సుంకాలు తగ్గించిన ప్రధానికి మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలపై మిగతా 2లో..

## నటుడు రాహుల్ రామకృష్ణ కుటుంబంలో విషాదం

- గడ్డి మందు ప్రభావంతో సోదరుడు మృతి
- పారాక్వాట్‌ను నిషేధించాలని రామకృష్ణ బహిరంగ వినతి



హైదరాబాద్,మార్చి 27 : ప్రముఖ నటుడు, సినీ రచయిత రాహుల్ రామకృష్ణ కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన సోదరుడు పారాక్వాట్ అనే అత్యంత ప్రమాదకరమైన మిగతా 2లో..

# దేశంలో మరో అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం

- నోయిడా జేవార్‌లో అందుబాటులోకి భారీ ఎయిర్‌పోర్టు
- నేడు ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి





న్యూఢిల్లీ,మార్చి 27 : దేశంలో మరో అతిపెద్ద అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ విమానాశ్రయం దేశ రాజధాని ప్రజలకు విమాన ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. ఈ ఎయిర్‌పోర్టును ప్రధాని మోడీ శనివారం ప్రారంభించనున్నారు. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే ఉంది. ఒక్కోసారి కీలక సమయాల్లో ఒత్తిడిని తట్టుకోలేకపోతుంది. దీంతో ఎప్పటినుంచో మరో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నిర్మించాలని డిమాండ్ ఉంది. దీంతో కేంద్ర ప్రభుత్వం రూ.11,200 కోట్ల వ్యయంతో నోయిడాలోని జేవార్ ప్రాంతంలో రెండో అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మించింది. ఈ విమానాశ్రయాన్ని పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో నిర్మించారు. 3,900 మీటర్ల పొడవైన రన్‌వే.. ఏటా 12 మిలియన్ల ప్రయాణికులు ప్రయాణం చేసేలా అత్యంత అద్భుతంగా నిర్మించారు. తాజాగా ఓపెనింగ్‌కు సిద్ధమైంది. నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశ ప్రారంభం మిగతా 2లో..

## నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు

40 మంది చొప్పున నియమించారు. కేరళ, అస్సాం, పుదుచ్చేరితో పాటు గోవాలోని పోండా ఉప ఎన్నికల స్టార్ క్యాంపెయినర్‌గా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహరించనున్నారు. మరోవైపు పుదుచ్చేరి స్టార్ క్యాంపెయినర్లుగా తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నియమితులయ్యారు.

## గొల్లపల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కెటిఆర్

రాజన్న సిరిసిల్ల,మార్చి 27 : శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని హనుమాన్ ఆలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. సంప్రయాదబద్దంగా పండితులు కళ్యాణతో÷-వసం నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాములోరి కల్యాణోత్సవాలకు హాజరైన సందర్భంగా కేటీఆర్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు

## పారాక్వాట్ గడ్డి మందును నిషేధించండి

పర్యావరణం , మానవ ఆరోగ్యంపై పడుతున్న దుష్ప్రభావాలను వివరించారు. పారాక్వాట్ డైక్లోరైడ్ కేవలం కలుపు మొక్కలను నివారించే రసాయనం మాత్రమే కాదని, ఇది నేల, నీరు, గాలిని తీవ్రంగా కలుషితం చేస్తోందని ఎంపీ స్పష్టం చేశారు. వ్యవసాయ క్షేత్రాల్లో దీని మితిమీరిన వాడకం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా.. భూగర్భ జలాలు కూడా విషతుల్యం అవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పరోక్షంగా ఆహారపు గొలుసులోకి చేరి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ గడ్డి మందు ఆత్మహత్యలకు ప్రధాన సాధనంగా మారడం అత్యంత కీలకమైన అంశం అని అన్నారు. చిన్నపాటి మనస్పర్థలు లేదా క్షణికావేశంలో ఈ రసాయనాన్ని సేవించిన వారు ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె పేర్కొన్నారు. పారాక్వాట్ సేవించిన సందర్భాల్లో మరణాల రేటు దాదాపు 100 శాతం ఉండటం అత్యంత భయానకమైన విషయం. దీనికి ఇప్పటివరకు ఎటువంటి విరుగుడు అందుబాటులో లేకపోవడం వల్ల ఆసుపత్రికి చేరినా ప్రాణాలు కాపాడటం అసాధ్యంగా మారుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ సహా తెలంగాణలోని అనేక జిల్లాల్లో పారాక్వాట్ వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని ఎంపీ వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పలువురు వైద్య నిపుణులు కూడా ఈ రసాయనం వల్ల కలిగే ముప్పును గుర్తించి, దీనిపై నిషేధం విధించాలని ఇప్పటికే గళమెత్తారు. ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే వేరే ఏదీ ముఖ్యం కాదని, అందుకే కేంద్ర ప్రభుత్వం తక్షణమే దీని తయారీ, అమ్మకాలు , వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రమాదకరమైన ఇటువంటి రసాయనాలకు బదులుగా పర్యావరణహితమైన, సురక్షితమైన ప్రత్యామ్నాయాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని.. ఈ దిశగా ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె కోరారు.

## నటుడు రాహుల్ రామకృష్ణ కుటుంబంలో విషాదం

గడ్డి నివారణ మందు కారణంగా మరణించారు. ఈ విషాద వార్తను పంచుకుంటూ రాహుల్ రామకృష్ణ సోషల్ మీడియా వేదికగా చేసిన ట్వీట్ ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, పారాక్వాట్ వంటి ప్రాణాంతక రసాయనాలు మార్కెట్‌లో ఎంత సులభంగా అందుబాటులో ఉన్నాయో వివరించాడు. ఈ విషప్రయోగం వల్ల సంభవించే మరణాల సంఖ్యను చూసి వైద్యులు కూడా దిగ్భ్రాంతికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు రాహుల్ రామకృష్ణ ప్రధానమంత్రి కార్యాలయంతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయానికి బహిరంగ విన్నపం చేశారు. పారాక్వాట్ అనేది చాలా శక్తివంతమైన రసాయనమని, దీనికి ఎటువంటి విరుగుడు లేకపోవడం వల్ల ఇది శరీరంలోకి వెళ్ళిన వెంటనే ఊపిరితిత్తులు, కిడ్నీలు మరియు కాలేయాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం వ్యవసాయ అవసరాల పేరుతో ఈ విషం మార్కెట్లలోనే కాకుండా ఈ-కామర్స్ సైట్లలో కూడా విచ్చలవిడిగా దొరుకుతోందని, దీనిని ఆత్మహత్యలకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారని ఆయన వివరించారు. ఇలాంటి ప్రాణాంతక మందును తక్షణమే నిషేధించి మరిన్ని ప్రాణాలు పోకుండా కాపాడాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. ఇప్పటికే పలు దేశాల్లో నిషేధానికి గురైన ఈ రసాయనంపై భారత్‌లో కూడా ఆంక్షలు విధించాలనే డిమాండ్‌కు నెటిజన్ల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది.

## మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

వాతావరణం చల్లబడనుందని అంచనా వేసింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణపై ప్రస్తుతం ఉన్న వాతావరణ ద్రోణి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. మరత్వాడా నుంచి కర్ణాటక తీరం వరకు సముద్ర మట్టానికి సుమారు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ద్రోణి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీని ఫలితంగా శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షం కురిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అయితే.. ఈ ఉపశమనం తాత్కాలికమేనని, వచ్చే వారం నుంచి ఎండల తీవ్రత మళ్లీ పెరిగే అవకాశం ఉందని, సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు అధికం కావచ్చని అధికారులు వెల్లడించారు.

## ఇంధనంపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు

భారం పడకుండా ప్రధాని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఎక్సైజ్ సుంకం లీటర్ పెట్రోల్‌పై రూ.10, డీజిల్‌పై పూర్తిగా రద్దు చేసినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే నిరూపించుకుందని అన్నారు.

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

పేర్కొన్నారు. ముఖ్యంగా కోర్టుల్లో మహిళా జడ్జీల సంఖ్య తక్కువగా ఉందని అన్నారు. కొలీజియం సిఫారసులను ఆలస్యం చేయవద్దని, ఖాళీ కానున్నాయని తెలిసిన వెంటనే వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన జడ్జీలకు సూచించారు. న్యాయరంగంలోని మరింత మంది మహిళలు వచ్చేలా న్యాయవ్యవస్థలో పెద్ద ఎత్తున సంస్థాగత మార్పులు చేపట్టాల్సి వుందని మార్చి8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. హైకోర్టు కొలీజియంలు జడ్జీల పదవుల భర్తీ కోసం ప్రతిభావంతులైన మహిళా జడ్జీలను మినహాయించకుండా, వారిని కేటాయించడం ఒక నిబంధనగా పరిగణించాలని అన్నారు. పదోన్నతి కోసం తమ పరిశీలన పరిధిని విస్తృతం చేయాలని, తమ రాష్ట్రాల్లోని, సుప్రీంకోర్టులో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవ్యాదులను కూడా చేర్చుకోవాలని హైకోర్టు జడ్జీలకు సూచించారు. ప్రస్తుతం వివిధ హైకోర్టుల్లో పలువురు మహిళలు ప్రధాన జడ్జీలుగా విధులు నిర్వహిస్తున్నారని, పంజాబ్, హర్యానా హైకోర్టులో 18మంది మహిళా జడ్జీలు ఉన్నారని పేర్కొన్నారు. మద్రాస్, ముంబయి హైకోర్టుల్లో కూడా సుమారు 12మంది మహిళా జడ్జీలు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న న్యాయాధికారుల్లో మహిళలు సుమారు 36.3శాతం ఉన్నారని సిజెఐ పేర్కొన్నారు. ఇది ఒక సాధారణ గణాంకం కాదని, ఇది తరాల మార్పును ప్రతిబింబిస్తుందని అన్నారు. వ్యవస్థ పునాదిలోనే ఎక్కువ మహిళా భాగస్వామ్యం ఉన్నప్పుడు, అది అత్యున్నత న్యాయవ్యవస్థలో కూడా త్వరలోనే ప్రతిబింబిస్తుందని అన్నారు.

## తెలంగాణలో సమృద్ధిగా పెట్రో నిల్వలు

వినియోగదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. పెట్రోల్ వినియోగాన్ని పరిశీలిస్తే, రాష్ట్రంలో రోజువారీ సగటు సరఫరా 5,883 కిలో లీటర్లుగా ఉంటుంది. అయితే, మార్చి 26 నాటికి ఏకంగా 16,609 కిలో లీటర్ల పెట్రోల్‌ను సరఫరా చేశారు. అంటే సాధారణ డిమాండ్ కంటే 182 శాతం అధికంగా పెట్రోల్ అందుబాటులో ఉంది. అదేవిధంగా, రవాణా , వ్యవసాయ రంగాలకు అత్యంత కీలకమైన డీజిల్ (ఊ÷ూఆ) సరఫరా కూడా ఆశాజనకంగా ఉంది. రోజువారీ సగటు అవసరం 7,348 కిలో లీటర్లు కాగా, ప్రభుత్వం ఏకంగా 19,580 కిలో లీటర్లను సరఫరా చేసింది. ఇది సాధారణ డిమాండ్ కంటే 167 శాతం ఎక్కువ. మొత్తంగా చూస్తే, రాష్ట్రవ్యాప్తంగా ఇంధన అవసరాలు తీర్చడానికి అవసరమైన సగటు 13,231 కిలో లీటర్లు అయితే, ప్రస్తుతం సరఫరా అవుతున్న పరిమాణం 36,189 కిలో లీటర్లుగా నమోదైంది. ఈ గణాంకాలను బట్టి చూస్తే రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని, సరఫరా వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉందని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని, ఇంధనం కోసం కంగారుపడి బంకుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదని ఈ నివేదిక ద్వారా స్పష్టమవుతోంది. 'తెలంగాణ రైజింగ్' లక్ష్యంగా ఇంధన సరఫరాలో ఎక్కడా అంతరాయం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.

# కమనీయం..సీతారామ కళ్యాణం

నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల



నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబసమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.

# పశ్చిమాసియా యుద్ధంతో ఇంధన సరఫరాలో సమస్యలు

నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇందులో సభ్యులుగా ఉంటారు. మరోవైపు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ.13 నుంచి రూ.3కు తగ్గించింది. లీటరుకు రూ.10గా ఉన్న డీజిల్ ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, మధ్యప్రాచ్య దేశాల మధ్య కొనసాగు తున్న యుద్ధంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యాప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తున్నాయని, అన్ని పంపుల్లోనూ తగినన్ని పెట్రోల్, డీజిల్ స్టాక్‌లు ఉన్నాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని వినియోగదారులను కోరింది. దేశంలో ఇంధన కొరతను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ ల ఎగుమతిపై సుంకాన్ని విధించింది. అయితే, వీటి ధరలను ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షిస్తామని తెలిపింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ఛైర్మన్ వివేక్ చతుర్వేది ప్రకటన చేశారు. యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం, ముడి చమురు ధరలు పెరుగుదలతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నష్టాలను ఎదుర్కొంటున్నాయని వివేక్ చతుర్వేది పేర్కొన్నారు. వీటిని పూడ్చడానికే పెట్రోల్, డీజిల్‌లపై ఎక్సైజ్ డ్యూటీల్లో కోత విధించామన్నారు. వీటివల్ల వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరనప్పటికీ.. చమురు మార్కెటింగ్ కంపెనీలకు ఊరట లభించనుందన్నారు. ఈ చర్యల వల్ల వచ్చే పదిహేను రోజుల్లో రూ. ఏడు వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుందన్నారు. మరోవైపు, ఎగుమతులను అరికట్టడానికి డీజిల్, ఏటీఎఫ్‌లపై అదనపు సుంకాలను విధించామని సీబీఐటీ ఛైర్మన్ పేర్కొన్నారు. వీటి వల్ల వచ్చే పదిహేను రోజుల్లో ప్రభుత్వానికి రూ.1500 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. దేశీయంగా డీజిల్, ఏటీఫ్‌లు అందుబాటులో ఉంచడానికే ఈ చర్యలు తీసుకున్నామన్నారు.

# దేశంలో మరో అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం

కానుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. అనంతరం టెర్మినల్‌ను మోడీ పరిశీలించనున్నారు. ఇక ఈ ఎయిర్‌పోర్టు ప్రారంభం కాగానే ఢిల్లీ విమానాశ్రయంలో ప్రయాణీకుల రద్దీ తగ్గి.. విమానాల సామర్థ్యం పెరుగుతుంది. మొదటి దశలో విమానాశ్రయం సంవత్సరానికి 12 మిలియన్ల (2 కోట్ల) మంది ప్రయాణికులు ప్రయాణం చేయవచ్చు. తదుపరి దశలలో ఈ సామర్థ్యాన్ని 70 మిలియన్ల (7 కోట్ల) మంది ప్రయాణికులకు విస్తరింపజేస్తారు. ఆధునిక నావిగేషన్ వ్యవస్థలు, ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్, ఆధునిక లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ఈ విమానాశ్రయం యమునా ఎక్స్‌ప్రెస్‌వే సమీపంలో ఉంది. మల్టీ-మోడల్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా రూపొందించారు. ఇది రోడ్డు, రైలు, మెట్రో, ఇతర ప్రాంతీయ రవాణా మార్గాల ద్వారా అద్భుతమైన కనెక్టివిటీని అందిస్తుంది. విమానాశ్రయం డిజైన్, ఘాట్‌లు, భవనాలు భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. అన్ని వాతావరణ పరిస్థితుల్లో 24 గంటల విమాన సర్వీసులను అందించనుంది. నేటి నుంచి రెండో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుందని



కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రతిష్ఠాత్మకమైన నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రారంభించనున్నారని ఆయన వెల్లడించారు. ఈ విషయాన్ని తెలియజేస్తున్నందుకు తనకు

ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. 'రేపు జేవార్ వద్ద మీ అందరినీ కలుస్తా' అంటూ రామ్మోహన్ నాయుడు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. దేశంలో విమాన ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోవడంతో ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణికుల తాకిడి విపరీతంగా పెరిగింది. దీంతో ఈ ప్రాంతాల్లో మరో నూతన అంతర్జాతీయ ఎయిర్ పోర్టును నిర్మించాలని భావించింది. మేరకు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం జేవార్‌లో నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసింది. అత్యాధునిక టెక్నాలజీ, హంగులతో దీన్ని నిర్మించారు. మార్చి 28న జేవార్‌లో ప్రారంభోత్సవానికి తేదీ సైతం ఖరారు చేశారు. ఈ కొత్త విమానాశ్రయం దేశ విమానాశ్రయ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు



చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ

మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

# భర్తను చంపి పూడ్చిపెట్టిన భార్య

**- నాలుగు నెలల తరవాత బయటపడ్డ హత్య**

**- పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన భార్య**

అనంతపురం,మార్చి 27 : జిల్లాలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. కల్యాణదుర్గం మండలంలోని పాతచెరువు గ్రామంలో ఓ భార్య తన భర్తను హత్య చేసి అతని మృతదేహాన్ని ఇంటి ముందే పాతిపెట్టిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడు హనుమంతుగా గుర్తించగా, నిందితురాలు అతని భార్య సుకన్యగా పోలీసులు తెలిపారు. ఈ ఘటన నాలుగు నెలల క్రితమే జరిగినప్పటికీ, తాజాగా తల్లీకూతుళ్ల మధ్య జరిగిన గొడవ కారణంగా ఈ దారుణం బయటపడింది. కుటుంబ సభ్యుల మధ్య వివాదం పెరగడంతో విషయం వెలుగులోకి వచ్చి, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని బయటకు తీసి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా.. నిందితురాలు సుకన్య స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, భర్త హనుమంతుడు అనుమానంతో తరచూ వేధించేవాడని, అందుకే అర్ధరాత్రి సమయంలో రోకలిబండతో తలపై కొట్టి హత్య చేసినట్లు సుకన్య అంగీకరించినట్లు తెలుస్తోంది.

పోలీసులు ఈ కేసులో పూర్తి వివరాలను తెలుసుకొనేందుకు విచారణ కొనసాగిస్తున్నారు. భర్త హనుమంతు గొర్రెలు కాసుకుంటూ జీవనం చేసేవాడని, వీరికి ఒక కొడుకు సందీప్, ఒక కూతురు అమృత సంతానం ఉన్నారని భార్య తెలిపింది. సుకన్యకు ఎవరితోనో అక్రమ సంబంధం ఉందని, అందువల్ల భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరిగేవని సమాచారం. కొడుకు కూడా గొర్రెలు కాస్తుంటాడు. కూతురు కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నది. వీరి తండ్రిని చంపిన విషయం బయట ఎక్కడైనా చెబితే నిన్ను కూడా చంపుతానని సుకన్య తన కూతురును బెదిరించింది. అయితే ఈ అమ్మాయి తన తాతగారి ఊరు అనిమిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లడంతో, హత్య చేసిన విషయం అక్కడ చెబుతుందేమోనని నేడు కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి సుకన్య నా భర్తను చంపి పూడ్చిపెట్టినానని చెప్పి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయింది.

# హైదరాబాద్‌లో శ్రీరామనవమి శోభాయాత్ర

నిర్వహించడం అభినందనీయమన్నారు. భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైందని.. ఆదర్శ కుమారుడు, ఆదర్శ భర్త, ఆదర్శ పురుషుడిగా శ్రీరాముడిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఐకమత్యం, భక్తి భావనకు శోభాయాత్ర నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు. శ్రీరామ నవమి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రాములోరి కల్యాణాలు, శోభాయాత్రలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. నల్లకుంటలోని పాత రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీపీ మాట్లాడారు. నగరంలో దాదాపు 339 ప్రాంతాల్లో శ్రీరామ నవమి సందర్భంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే శోభాయాత్రకు 3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం. అనుకున్న సమయానికి శోభాయాత్ర పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నాం. ఇతర పండుగలకు ప్రజలు సహకరించిన విధంగానే శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని సజ్జనార్ కోరారు.

## ఎస్‌బీఆర్ కాలనీలో వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరైన కొత్త కిషోర్ గౌడ్



బోడుప్పల్, మార్చి 27(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఎస్‌బీఆర్ కాలనీలో శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీ–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారాముల కల్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయన్నారు. ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు పోగుల దీలిప్ రెడ్డి ,కాలనీవాసులు మల్లారెడ్డి,మహేష్,కాలనీ సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రగతి సింగారంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### సీతారాముల కల్యాణంలో పాల్గొన్న చల్లా ధర్మారెడ్డి దంపతులు..



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 27 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీరాముని ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 27 ( విజన్ ఆంధ్ర ): శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయము , శ్రీ కుంకుమేశ్వర ఆలయము యందు మరియు నడికూడా మండలం వరి కోల్ గ్రామం యందు వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలను నిర్వహించారు.స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.అలాగే స్వామి వారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని, ప్రజలు ఆరోగ్యంతో, ఆనందంతో జీవించాలని ఆకాంక్షించారు.మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### - భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణం



ఆత్మకూర్(ఎం) మార్చ్ 27(విజన్ ఆంధ్ర) పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ గ్రామ పెద్దల సమక్షంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి లోక కల్యాణం కోసం అవతరించిన శ్రీరామచంద్రుని జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామస్థులందరూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు ఆధ్యాత్మిక శోభతో ఆలయాలు ఉదయం నుండే స్థానిక శ్రీ సీతారామస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది ఆలయాన్ని రంగురంగుల పూలు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామివారికి తెల్లవారుజామునే సుప్రభాత సేవ పంచామృత అభిషేకాలు విశేష అర్చనలు నిర్వహించారు.కనుల పండువగా సీతారాముల కల్యాణం మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ముత్యాల తలంబ్రాలు భక్తులు సమర్పించిన ముత్యాల తలంబ్రాలతో స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎడమ మోహన్ రెడ్డి నాగుల ఆనంద్ కడకంచి వెంకన్న జక్కు సత్తిరెడ్డి మంచోజు అమరేందర్ చారి మాజీ సర్పంచ్ మెట్టు లక్ష్మి మాజీ ఉపసర్పంచ్ రావ నర్సయ్య జక్కు మల్లారెడ్డి కడకంచి కుమార్ నాగుల జనార్ధన్ మెట్టు లలిత భాస్కర్ రెడ్డి వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# కన్నుల పండుగగా రాములోరి కల్యాణం

## వాడవాడలో కళ్యాణం నిర్వహించిన భక్తులు శ్రీరామనామ స్మరణతో మారుమోగిన సూర్యాపేట



సూర్యాపేట మార్చి 27(విజన్ ఆంధ్ర): సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీరామనవమి ఉత్సవాలు కన్నుల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత భజన మందిరంలో 74వ వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్లను ప్రత్యేక మండపంపై పట్టు వస్త్రాలతో అలంకరించి వేదమంత్రాలు నడుమ వేద బ్రాహ్మణులు కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలతో హోరు ఎత్తించారు. కళ్యాణం అనంతరం భక్తులు పెద్ద ఎత్తున స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మొ రి శెట్టి నివేదిత లక్ష్మాది, ఎఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్ రావు, ఆలయ ప్రధాన అర్చకులు ధరూరీ సింగారాచార్యులు, సహాయ అర్చకులు రాఘవాచార్యులతో పాటు ఆయా అవార్డుల కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీ కార్యసిద్ధి సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 24 వ వార్డులోని శ్రీ కార్యసిద్ధి సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించి కళ్యాణాన్ని నిర్వహించారు. అంతకుముందు వార్డులో ఊరేగింపుగా ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మన్నం అరుణ మల్లేష్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎం.పుల్లయ్య, ఉపాధ్యక్షులు ఎలుగూరి అంజయ్య, కార్యదర్శి పరమేష్, మాజీ కౌన్సిలర్ ఆకుల లవకుశ, ఎలుగురి ఆశాలు, సాధనాల ఉపేందర్ బండారు లక్ష్మయ్య రఘు ఎలుగురి వెంకన్న, పట్టేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నల్లాలబాయి చౌరస్తాలో

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి చౌరస్తాలో మార్గదర్శి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు సరిగంటి శ్రీనివాస్ ఇంటి నుంచి సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేక మండపంపై ఉంచి విశేషంగా కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు నేరెళ్ల మధు గౌడ్, కొండ రాజేష్, సలిగంటి నాగయ్య, గుణగంటి మధు, కంచగట్ల జానయ్య, పర్వతం ఉపేంద్ర చారి, తాటి రాంబాబు, కారింగుల, వేణు గౌడ్, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాయినిగూడెంలో కన్నుల పండుగ శ్రీరామనవమి ఉత్సవాలు : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 11 వ వార్డు రాయని గూడెం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ్ ఉత్సవాన్ని కన్నుల పండుగ అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఎలుగురి ఇందిర వీరయ్య గౌడ్ స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల సైదులు, గుర్రం వెంకట్ రెడ్డి, మేకనబోయిన శేఖర్, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, బిక్షం రెడ్డి, వీర్ల వెంకన్న, ఉప్పల రామ్ రెడ్డి, రేపాల దేవేందర్ రెడ్డి, ముత్యాల పిచ్చయ్య, చిత్తలూరి కృష్ణ, యాలగబోయిన మధు, మండేటి రామ్ రెడ్డి, పాపిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొనతం రవి తదితరులు ఉన్నారు.

స్నేహ నగర్ లో భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 14 వ వార్డు స్నేహ నగర్ లో శ్రీరామనవమి ఉత్సవాలను కన్నుల పండుగ ఘనంగా నిర్వహించారు. స్నేహ నగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాలి సాయి కిరణ్ నాయుడు, గాలి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు పుప్పాల వీరన్న, దామెర్ల లాలయ్య, తలిశెట్టి రవి, చిరగని యాకయ్య, గౌసిద్దీన్, మండడి శ్రీకాంత్ రెడ్డి, పర్వతం వీరాచారి, గందు వీరబాబు, ఇరుగు యాదగిరి, కూరపాటి ప్రవీణ్ కుమార్, లకపాక ప్రవీణ్, రాగిరి మల్లేష్ తదితరులు ఉన్నారు.

బాలాజీ నగర్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 31 వ వార్డు బాలాజీనగర్ లో శ్రీరామనవమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, పిల్లల భవాని రమేష్ నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు నామాల గురుమూర్తి, చేకూరి శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, విజయ్ కుమార్, ఉపేంద్ర, విజయ్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

విజయ ఆంజనేయ స్వామి దేవాలయంలో అలరించిన ఉత్సవాలు : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ విజయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ మండపాన్ని ఏర్పాటు చేసి శ్రీ సీతారామూల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించగా వేలాదిమంది భక్తులు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ జహీర్, 16వ వార్డు కౌన్సిలర్ కుంభం రాజేందర్, ఆలయ అర్చకులు మరింగంటి వరదాచార్యులు, రఘువరచార్యులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేల్లి దశరథ, కీసర అంజన్ రెడ్డి, వనమ సుభాష్, కృష్ణవేణి, అజిత తదితరులు పాల్గొన్నారు.

44 వ వార్డు విద్యానగర్లో : శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 44 వ వార్డు విద్యానగర్ బేబీ స్కూల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, ప్రముఖ వైద్యులు కౌన్సిలర్ డాక్టర్ వుర రామ్మూర్తి యాదవ్, కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రముఖులు పెద్ద రెడ్డి రాజా, సవరాల సత్యనారాయణ, చిలుమల శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, నవీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డులో అంబరాన్నంటిన శ్రీరామనవమి సంబరాలు : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 13వ వార్డులోని శ్రీ సంజీవని ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వేడుకలను కన్నుల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భూక్య కౌసల్య, భుక్య మహేష్ నాయక్, ఉత్సవ కమిటీ సభ్యులు ఆంగోతు రవి, శిరసన గుండ్ల శ్రీను, భూక్య రమేష్, జాటోత్ సైదా, పాలపాక సతీష్, ఆలయ ప్రధాన అర్చకులు కేశవులు, విజయ్, గుగులోతు నాగు, తోడుసు సైదులు, బానోతు రవి, జాటోతు రమేష్,గుగులోతు ఉపేందర్, శ్రీను, దాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం-సీతారాముల కల్యాణం..

- రామనామ స్మరణతో మారుమ్రోగిన ఇల్లందకుంట..
- ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్, కరీంనగర్ సిపి గౌస్ ఆలం.



కరీంనగర్ బ్యూరో ఇల్లందకుంట మార్చ్ 27 ( విజన్ ఆంధ్ర ).అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగే శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆ రాముడి దయవల్ల ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనీ కోరుకుంటున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.శుక్రవారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా,సిపి గౌస్ ఆలం,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్‌తో కలిసి పాల్గొని అందజేశారు.అంతకు ముందు స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నంకు ఘన స్వాగతం పలికారు.కళ్యాణం ఆద్యంతం రామనామ స్మరణతో కమనీయంగా జరిగింది.అనంతరం ఆలయ ఆవరణలో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీనీ కార్యక్రమాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని కళ్యాణానికి వచ్చే భక్తులు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు జమ్మికుంట రైస్,కాటన్ మిల్లర్లు ప్రతి సంవత్సరం ఉచిత అన్నదానం ఏర్పాటు చేయడం పట్ల మిల్లర్లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,ఇల్లందుకుంట ఆలయ చైర్మెన్ ఇంగిలి రామారావు ,డైరెక్టర్లు, హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,జమ్మికుంట కౌన్సిలర్లు,జమ్మికుంట,కమలాపూర్,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్,డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,మండల అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తుల సేవలో సింగరేణి & భద్రాచలంలో మజ్జిగ, నీటి పంపిణీ




కొత్తగూడెం బ్యూరో మార్చి 28(విజన్ ఆంధ్ర): సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో భద్రాచలం లో భక్తులకు మజ్జిగ, త్రాగునీటి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా జరిగిన ఈ సేవా కార్యక్రమం భక్తులకు విశేష ఉపశమనాన్ని అందించింది. సింగరేణి సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరైన వేలాది మంది భక్తులకు ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని చల్లటి మజ్జిగ పాకెట్లు, త్రాగునీటి బాటిల్స్‌ను పంపిణీ చేశారు. ఉదయం నుంచే భారీగా తరలి వచ్చిన భక్తులు సేవా కార్యక్రమాన్ని స్వాగతించారు. వేడి వాతావరణంలో ఈ మజ్జిగ, నీటి పంపిణీ కార్యక్రమం భక్తులకు ఉపశమనాన్ని కలిగించడంతో పాటు సింగరేణి సంస్థ సేవా భావాన్ని ప్రతిబింబించింది. భక్తులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (పి & పి) కే. వెంకటేశ్వర్లు, జీఎం (పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్, ఎస్టేట్స్ ఆఫీసర్ తౌర్య తదితర అధికారులు పాల్గొని సేవా కార్యక్రమాలను పర్యవేక్షించారు. సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి సంస్థ ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తోందని అధికారులు తెలిపారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను అందించడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తి, సేవా భావం కలగలిపిన ఈ కార్యక్రమం భద్రాచలం లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, భక్తుల ప్రశంసలను అందుకుంది.

# రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి - టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 27 విజన్ ఆంధ్ర : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, Arrive Alive మూడో విడత కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లు, వాహనదారులతో మద్యం సేవించి వాహనాలు నడపరాదు, ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలి, హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడాలి, అతివేగం నివారించాలి అనే అంశాలపై రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం సేవించి వాహనాలు నడపడం మరియు ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడమేనని తెలిపారు. ప్రతి వాహనదారుడు తన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం వల్లే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే పోలీస్ శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు, వాహనదారులు పాల్గొన్నారు.

## లోకాలకు సీతా రాములు ఆదర్శం

-శ్రీరాముడి వల్లే ధర్మం కాపాడింది

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు సీతారాములు ఆదర్శమని,సర్వ లోకాలలో ధర్మం కాపాడిన ఆది దంపతులని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని, పట్టణంలోని శ్రీనివాస కాలనీలో వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీరామ నవమి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీరాముడు లోక కల్యాణం కోసం అవతరించి, ధర్మాన్ని స్థాపించడానికి దుష్టులను సంహరించిన మహోన్నత వ్యక్తిత్వమని కొనియాడారు. సీతాదేవి సహనానికి, పతివ్రతా ధర్మానికి ప్రతీకగా నిలిచారని తెలిపారు. సీతారాముల జీవితం మనందరికీ మార్గదర్శకమని, వారి ఆశయాలు ప్రతి కుటుంబంలో నిలవాలని ఆకాంక్షించారు. అలాగే, సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ సీతా రాముల ఆచరణను ఆదర్శంగా తీసుకుని ధర్మమార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో 21 వ డివిజన్ కార్పొరేటర్ గుండా సంతోష్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు గట్టు వెంకట్ రెడ్డి, మున్నూర్ రవి, బాలకృష్ణయ్య, నగేష్ కుమార్, అనంతరెడ్డి, చంద్రనాయక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తాంసి బస్టాండ్ వద్ద నిర్మించబడుతున్న రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు ప్రారంభమయ్యాయి....

### ఎమ్మెల్యే పాయల్ శంకర్. ఈ ప్రాజెక్టు పనులకు రైల్వే శాఖ నుంచి అవసరమైన అనుమతులు లభించాయి

### ప్రజల సహకారం తోనే ప్రాజెక్టును త్వరగా పూర్తి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో తాంసి బస్టాండ్ వద్ద నిర్మాణం ప్రారంభించ బడిన రైల్వే అండర్ బ్రిడ్జి ప్రజల సహకారం ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయడంలో ఎంతో కీలకమని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. గత 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కొందరు నాయకులు పనులు ఆపేందుకు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభం కావని, ఇది కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనని కొందరు అపోహలు వ్యాప్తి చేసినప్పటికీ, ప్రస్తుతం జరుగుతున్న పనులు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఆదిలాబాద్‌లో రైల్వే అండర్ బ్రిడ్జి , రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.105.50 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు సమయానికి పూర్తయ్యేందుకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు.

## శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొన్నా డిసిపి రాజమహేంద్ర నాయక్



జనగామ, మార్చి27(విజన్ ఆంధ్ర): జనగామ పట్టణ కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిపి రాజమహేంద్ర నాయక్ పాల్గొని ప్రత్యేక పూజల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గంగు సామామూర్తి శర్మ డిసిపికి తీర్థ ప్రసాదాలు అందించి ప్రత్యేక ఆశీర్వాదం అందించారు. ఈ పూజా కార్యక్రమంలో వాణి, లక్ష్మి, రాజేశ్వరి, నర్సమ్మ, కిరణ్, దీక్షిత, ఈశాన్విత, చారి, అరుణ్, సంతోష్, శ్రీకాంత్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ దంపతులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 27 (విజన్ ఆంధ్ర ): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న రామ్ దేవుని గుట్టపై నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తమ దంపతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, సీతారాముల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు. ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధార్మిక విలువలు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# రోడ్డు ప్రమాదాలకు బెల్టు షాపులే కారణమా ?

- ప్రజలు అనారోగ్యం పాలవుతున్న పట్టించుకునే వారెవరు!
- ప్రజల జేబులు ఖాళీ... షాప్ వాళ్ళ జేబులు ఫుల్
- విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాపులు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- 24 గంటలు తెరిచిన బెల్ట్ షాపులు?
- చిన్న వయసులో ప్రాణాలు కోల్పోతున్న యువకులు
- ప్రమాదాలు జరిగి మంచం పడుతున్న జనాలు






నకిరేకల్ మార్చి 27(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆదాయ మార్గాలను అన్వేషిస్తాయి. కానీ ప్రజలకు శాపంగ మారింది. బ్రాందీ షాపులు రోజుకు 12 గంటలు అమ్మకాలు చేస్తే బెల్టు షాపులు మాత్రం 24 గంటలు అమ్మకాలు సాగిస్తున్నాయి. ఈ తంతు నల్గొండ జిల్లాలోని కాకుండా రాష్ట్రం మొత్తం మీద జరుగుతుంది. ప్రభుత్వం బ్రాందీ షాపుల నిబంధనలను కఠినంగా పాటిస్తూ దొడ్డిదారిన ప్రభుత్వాలు బెల్ట్ షాపులకు ద్వారాలు తెరిచాయి. జిల్లాలో అన్ని మండలాలు గ్రామాలలో ఇదే తంతు కొనసాగుతుంది. ప్రధానంగా జిల్లా కేంద్రంలో కూడా బెల్ట్ షాపుల జోరు కొనసాగుతుంది. యువత మద్యం మత్తులో ప్రమాదాలు చేస్తూ వీళ్లు ప్రమాదానికి గురవుతూ అవతలి వ్యక్తులను ప్రమాదాలు గురి చేస్తూ ఇద్దరికీ నష్టం జరిగే విధంగా దోహదం చేస్తున్నారు. వీటి ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెరగటం ఏమో కానీ బెల్ట్ షాపులు యజమానులు లక్షల్లో బ్రాందీ షాపులో యజమానులు కోట్లలో దోచుకుంటున్నారు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు విక్రయాలు చేస్తున్నారు బ్రాందీ షాపుల్లో దొరకని మద్యం బెల్టు షాపుల్లో దొరుకుతుంది కాకపోతే ఎక్కువ ధర పెట్టి కొనుగోలు చేయాలి బెల్టు షాపులు అమ్మకాలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా జరుగుతున్నాయా? ఆప్కారి అధికారులకు తెలియదా కానీ అధికారులు మాత్రం బెల్టు షాపుల వైపు కన్నెత్తి చూడరు. ప్రభుత్వానికి కావాల్సింది అమ్మకాలు పెరగటం ఖజానాకు ఆదాయం రావాలి కాకపోతే కోటాకు మించి అమ్మకాలు చేయాలంటే ప్రభుత్వానికి అదనంగా పన్ను కట్టాలి అదనంగా కట్టాల్సిన పన్ను పేరుతో అధిక ధరల విక్రయాలతో దోచుకుంటున్నారు కానీ ఏవి కూడా అధికారులకు పట్టవు అధికారుల మీద అమ్మకాలు పెంచాలని ఒత్తిడి కూడా ఉంది.

ప్రమాదాలకు బెల్ట్ షాపులే కారణమా?

జాతీయ రహదారులు రాష్ట్రీయ రహదారులు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. అర్ధరాత్రి అపరాత్రేని తేడా లేకుండా అమ్మకాలు చేస్తుండడంతో జనాలు ట్రాక్టర్ డ్రైవర్లు లారీలు డ్రైవర్లు చివరన కార్ డ్రైవర్లు మైనర్ పిల్లలు కూడా మద్యం కొనుగోలు చేసి ఎక్కడపడితే అక్కడ అంటే రోడ్డు పక్కన మైదాన ప్రాంతాలు బడులు క్రీడా ప్రాంగణాలు అన్ని మద్యం సేవించే కేంద్రాలుగా మారాయి . డ్రైవర్లు మాత్రం కావలసినంత మద్యం లభించడంతో మద్యం సేవిస్తూ వాహనాలు నడుపుతున్నారు మద్యం సేవించి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. మార్గమధ్యంలో ఎక్కడపడితే అక్కడ మధ్యాన్ని సేవిస్తూ వెళుతుంటారు ఈ క్రమంలోనే వాహనాలు ప్రమాదాలు గురై ప్రాణనష్టం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రమాదాలు జరగకుండా మధ్యనే బెల్టు షాపులో జోరు కొనసాగకుండా చేస్తారని జిల్లా ప్రజలు విశ్వసిస్తున్నారు.

చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్న యువత...

విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపుల్లో లభ్యమవుతుండడంతో చిన్న పెద్ద మహిళల అనే తారతమ్యాలు లేకుండా మధ్యాన్ని సేవిస్తున్నారు మద్యాన్ని అలవాటు పడినవారు మద్యం సమయానికి దొరకకపోతే నరాలు లాగటం వెనకటం గుండెల్లో తడరావడం జరుగుతుంది మద్యం సేవించేవారులో మూడు వంతుల మంది కూలీలు పని చేసుకోలేని దుస్థితిలో ఉన్నారు. కొందరికి ఊపిరితిత్తుల వ్యాధులు బారిన పడ్డారు కొందరికి మూత్రపిండాలు కాలేయం పాడిన వారున్నారు . రోగాల బారిన పడినవారు వైద్యం చేయించుకునేందుకు సొమ్ములు లేక నాటు మందులు వాడుతూ మృతి చెందిన వారు ఎంతో మంది ఉన్నారు. ఆసుపత్రులకు వెళితే లక్షల్లో ఖర్చు అవుతుంది వైద్యానికి డబ్బులు లేకపోయినా మద్యం సేవించేందుకు భార్యలను హింసించిన వారు ఉన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు గ్రామాల్లో బెల్ట్ షాపులు తొలగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల అనారోగ్యం పాలవ్వకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బెల్టు జోరు....

అధికారుల నిర్లక్ష్యం పాలకుల పరిహాసం ఫలితంగా మందుబాబుల జేబులు గుల్ల అవుతున్నాయి బెల్టు జోరు కొనసాగుతుంది. మద్యం అమ్మకాలు నిబంధనకు నీళ్లు వదిలి దందాకు అక్రమార్కులు తెరాలేపరూ అడ్డుకోవాల్సిన అధికారులు అందిన కాడికి దండుకొని సైలెంట్ అయిపోతున్నారు. దీంతో మద్యం అమ్మకాల్లో సిండికేట్ వ్యాపారాలు ఆడిందట పాడింది పాటగా మారిపోయింది. బెల్టు షాపుల్లో ఒక్కో బాటిల్ కు 30 నుండి 50 రూపాయలు అధికం.జిల్లా తో పాటు సరిహద్దు ప్రాంతాలలో కూడా ఇదే జోరు కొనసాగుతుంది. మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. మద్యం దుకాణాల వ్యాపారుల నుండి ప్రతినెల మామూళ్లు వసూలు అవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని మద్యం అమ్మకాల్లో బెల్టు దుకాణాల జోరుకు చెక్కపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పాలి.

# రామవరంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం



కొత్తగూడెం బ్యూరో మార్చి 28(విజన్ ఆంధ్ర): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రామవరం గ్రామంలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం లో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా, భక్తి పారవశ్యంతో నిర్వహిం చారు. ఈ వేడుకలు గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల భక్తుల సమక్షంలో ఆధ్యాత్మిక మహోత్సవంగా నిలిచాయి. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళ లాడింది. పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, శ్రీ సీతారాముల దివ్య కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపించారు. సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు భక్తులను ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లాయి. శ్రీ రామచంద్ర స్వామి, సీతమ్మ వారికి ప్రత్యేక అలంకరణలు చేయగా, పుష్పాలతో అలంకరించిన మండపం భక్తులను ఆకట్టుకుంది. కళ్యాణ వేడుక సమయంలో మంగళ వాయిద్యాల నాదం, వేద ఘోషలు, హారతుల మధ్య జరిగిన కార్యక్రమం అందరినీ భక్తి పరవశంలో ముంచెత్తింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందుతూ పూజల్లో పాల్గొన్నారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు అందరూ ఈ వేడుకల్లో భాగస్వాములు కావడం ప్రత్యేకతగా నిలిచింది. కళ్యాణోత్సవం అనంతరం నారాయణ సేవగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అన్నదానంలో పాల్గొన్న భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రామవరం ప్రజలు, సేవా సంఘాలు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. త్రాగునీరు, ప్రసాద వితరణ, శానిటేషన్ వంటి సదుపాయాలను సమకూర్చడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా సంప్రదాయాలను కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ మహోత్సవం రామవరం గ్రామంలో భక్తి, సంప్రదాయం, సంస్కృతి కలయికగా నిలిచి, గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది.

# సకాలంలో పాత బకాయి పన్నులు మార్చ్ 31 తేదీ లోపు చెల్లించాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

### జగిత్యాల,రాయికల్ మున్సిపల్ పాత బకాయి ఆస్తి పన్ను వసూళ్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష



జగిత్యాల ఆర్ సి మార్చి 27(విజన్ ఆంధ్ర ): శుక్రవారం రోజున జగిత్యాల పట్టణ కేంద్రంలో మరియు రాయికల్ పట్టణంలో మున్సిపల్ లలో పాత పెండింగ్ బిల్లులు ఆస్తి పన్ను వసూళ్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల్ మరియు రాయికల్ పట్టణంలో ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిని సమగ్రంగా పరిశీలించి, వసూళ్లను ఈనెల మార్చి 31వ తేదీ లోపు మరింత వేగవంతం చేయాలని మున్సిపల్ సంబంధిత అధికారులకు సూచించారు. పాత పన్ను బకాయిలు ఉన్న యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేసి, మార్చి 31లోపు వసూలు చేయాలని ఆదేశించారు. పన్నులు చెల్లించని వారికి నోటీసులు ఇవ్వాలని అయినా పన్నులు చెల్లించనట్లయితే నల్ల కనెక్షన్ తొలగించాలని స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జిల్లాలోని అన్ని మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మౌలిక సదుపాయాలు, పన్నుల వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణలో మున్సిపల్ ఆస్తి పన్నులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అందువల్ల పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, రాయికల్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు, జగిత్యాల తహసిల్దార్ రామ్మోహన్, రెవెన్యూ సిబ్బంది. మున్సిపల్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలతో నిత్యం భయం... భయం

- ఇంట్లో నుంచి బయటికి రావాలంటే భయపడుతున్న జనం
- రోజురోజుకు పెరిగిపోతున్న వీధి కుక్కలు
- చిన్నారులపై దాడులు, పట్టించుకోని అధికారులు
- రాత్రి వేళల్లో బయటకు వెళ్లాలంటే భయం భయం
- మరో వైపు కోతులతో బయపడుతున్న ప్రజలు



నకిరేకల్ మార్చి 27(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): వీధి కుక్కలు చిన్నారులపై వృద్ధులపై వాహనదారులపై దాడులు చేసి కరవడంతో తీవ్రభయాందోళనకు ప్రజలు గురవుతున్నారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో మున్సిపాలిటీలో ప్రతిరోజు వృద్ధులు మహిళలు పాఠశాల విద్యార్థులు వాహనదారులు కుక్కలతో సహవాసం చేస్తున్నారు. ప్రతిరోజు పాఠశాలకు కాలేజీ కి వెళ్తున్న విద్యార్థులపై పగటి పూట, రాత్రి వేళల్లో వాహనదారులపై రోడ్డు వెంట నడుస్తున్న మనుషులపై కుక్కలు వెంటపడి తరుముకుంటూ గాయపరచడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంపులు గుంపులుగా కుక్కలు ఉంటూ రాత్రి వేళలో మధ్యాహ్నవేళలో రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తున్న వారిపై వాహనదారులపై ఒకేసారి దాడులు చేయడంతో తీవ్ర గాయాల పాలవుతున్నారు. నకరికల్లు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో చిన్న చిన్న గల్లీ లో ఇదే కుక్కలు బెడద దీనికి తోడు కోతులు ఉద్యోగులు చిన్నచిన్న వ్యాపారస్తులు వ్యాపారాలు ముగించుకుని ఇండ్లకు వెళ్లే సమయంలో కుక్కలు ఎక్కడ మీద పడతాయో అని భయం భయంగా ఇంటికి వెళ్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా పలు వీధుల్లో పిచ్చికుక్కలు తిరుగుతూ ఒంటరిగా వెళ్తున్న వారిపై దాడులు చేసి కరవడంతో వైద్య చికిత్సలు చేసుకుంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా కుక్కల నివారణకై పట్టణంలో ఉన్న కుక్కలకు కుటుంబ నియంత్రణ చేయడానికి అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మూసి రోడ్డు పటేల్ నగర్ వాసవి నగర్ కడపర్తి రోడ్ ప్రధాన రోడ్లలో కుక్కలు స్వైర విహారం చేయడంతో ప్రజలు ఎక్కడ మీద పడుతాయో అని భయకంపితులవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నకరికల్లు నియోజకవర్గంతో పాటు పలు గ్రామాలలో ఉన్న కుక్కలను తరలించి కుటుంబ నియంత్రణ చికిత్సలు చేయాలని విద్యార్థులు వృద్ధులు మహిళలు వాహనదారులు కోరుతున్నారు, రాత్రి వేళలో రోడ్డుపై వెళ్తున్న పాదాచారులను చిన్నారులను కుక్కలు దాడి నుండి కాపాడాలని పలువురు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

### స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చి 27 ( విజన్ ఆంధ్ర ): పవిత్ర శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని హన్మకొండ మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కే.ఆర్. నాగరాజు అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా ఎమ్మెల్యే ని ఆహ్వానించి వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాల నడుమ పూర్ణ కుంభంతో ఎమ్మెల్యే నాగరాజు గారిని శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు గారు, ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమం భక్తి పరవశంలో, వైభవంగా కొనసాగగా, ఎమ్మెల్యే గారు స్వామివారి దివ్య ఆశీస్సులు పొందుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ. శ్రీరామనవమి పర్వదినం మన భారతీయ సనాతన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శ్రీరాముడు సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యపాలనకు నిలువెత్తు నిదర్శనమని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌహార్దం, నైతిక విలువలు పెంపొందించడంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలంతా శ్రీరాముని బాటలో నడుస్తూ నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో జీవించాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యంగా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలపై స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ పైడిపాల రఘుచందర్, రామాలయ చైర్మన్ పల్లపు అర్జున్, డైరెక్టర్స్, కాజీపేట మండలం అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మడికొండ నాయకులు కార్యకర్తలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం లో శ్రీరామ నవమి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల శంకర్,జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్ట ణంలోని పాత హౌసింగ్ కాలనీలో నిర్వ హించిన శ్రీరామనవమి ఉత్సవాల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ , జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలు ఘనంగా, భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. రవీంద్ర నగర్ శాంతినగర్ లో గల కోదండ రామాలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తాటిగూడ. కోలిపుర్ లో పూజలు నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ దేశం "రామరాజ్యం"లా సురక్షితంగా, శాంతి యుతంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలు యుద్ధాలతో బాధపడుతున్న ఈ సమ యంలో, భారత్‌లో ప్రజలు ఆనందంగా శ్రీరామనవమి నిర్వహించడం గర్వకార ణమని అన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని హిందూ సోదర సోదరీమణులందరికీ ఆయన శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాలా మున్నా రత్నాకర్ రెడ్డి. ముకుంద. భూమన్న జ్యోతి. గంట జీవన్. శివ . మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు ఆలయాల్లో ప్రత్యేక పూజాది కార్యక్రమాలతో పాటు సీతారాముల కల్యాణంలో పాల్గొన్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 27,( విజన్ ఆంధ్ర) శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా తన స్వగ్రామం మావల లోని శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణం లో పాలుపంచుకుని తరించారు. అటు ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని శంకర్ గుట్టలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రతిష్టాపన సందర్భంగా శ్రీ సీతారామ కల్యాణంలో నిర్వహించగా కల్యాణంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యవసాయ విద్యుత్తుపై అర్ధ రహిత లేని ఆరోపణలు

### AMC చెర్మన్ శ్రీనివాస్ రెడ్డి కందూరి అయిలయ్య బీసీ జిల్లా అధ్యక్షులు

నిన్న కుకునూరు పల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మెదిని పూర్ సబ్స్టేషన్ ముందు రైతులకు 12 గంటల కరెంటు ఇస్తున్నారని అర్ధ రహిత ఆరోపణలు చేశారు కాంగ్రెస్ నాయకులు మెదిణిపూర్ సబ్ స్టేషన్ను సందర్శించి లా బుక్కును పరిశీలించడం జరిగింది కాంగ్రెస్ ఇస్తున్నటువంటి 14 గంటల కరెంటును రైతులకు ఇస్తున్నట్టు అలాగే అక్కడున్న రైతులు కూడా 14 గంటలు వ్యవసాయ విద్యుత్తు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నారని చెప్పడం జరిగింది.కందూరి అయిలయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల్లారా మీ పార్టీ ఉనికి కాపాడుకోవడానికి రైతుల కోసం తప్పుడు ప్రచారం చెస్తున్నారు రేపు బిఆర్ఎస్ నాయకుల్లారా కరెంటు విద్యుత్ స్తంభాల దగ్గరికి పోయి మీరన్నట్టు 12 గంటలకు కరెంటు ఇస్తున్నరు అంటున్నారు కదా 13వ గంటకు విద్యుత్ స్తంభాము ఎక్కి కరెంటు వైర్రు ముట్టుకోండి అప్పుడు కరెంటు లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్తుపై విఫలమైందని ఒప్పుకుంటాము ఒకవేళ కరెంటు షాక్ కొట్టిపోతే నిజంగానే కాంగ్రెస్ ప్రభుత్వం 14 గంటలు వ్యవసాయ విద్యుత్తు ఈస్తుందని చెప్పి మీకు కన్ను తెరిచే విధంగా ఉంటుంది మీకు ప్రతిరోజు ఫ్రెష్ లో సోషల్ మీడియాలో కనబడాలని ఉంది కాబట్టి అర్ధహితం లేని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చేయకండి మీరు సోషల్ మీడియాలో పేపర్లో కనబడాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నట్టు సంక్షేమ



పథకాలకు ప్రజల్లోకి తీసుకపొండి రోజు కొక ప్రోగ్రాం పెట్టుకోండి ఫ్రీ బస్సు బస్టాండ్ బస్ స్టేషన్ లోకి పోయి అక్కడ మహిళలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంక్ష రెడ్డి గారి ఫోటోలు పెట్టి పాలాభిషేకం చేయండి అప్పుడు పేపర్లో ఆరోజు వస్తారు.

2 రోజు సన్న బియ్యం ఇస్తున్నందుకు రేషన్ డీలర్ షాప్ ద వద్దకు పోయి అక్కడ ప్రజలతో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తుందని 3 వా రోజు రేషన్ కార్డులు మీరు పది సంవత్సరాల కాలంలో ఈయని రేషన్ కార్డులు ఈ రెండున్నర సంవత్సరంలో ఇచ్చారని 3వా రోజు రైతు భరోసా పై రైతుల తో 4 వా రోజు ఎవరికైతే ఈ రెండు లక్షలు రుణమాఫీ అయినాదో వారితో 5 వ రోజు మొన్ననే అసెంబ్లీ బిల్ పాస్ చేశారు కదా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి యాక్సిడెంట్లుగా ఎవరైనా చనిపోయినచో వారి కుటుంబానికి 5 లక్షల బీమా వర్తింపచేసే బిల్ పెట్టారు కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలతో ఒకరోజు 6 వ రోజు తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామము లేరు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ఒకరోజు ఈ విధంగా రోజు పేపర్లో పడాలనుకుంటే మిమ్మల్ని ప్రజలు మర్చిపోవద్దు అనుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఫోటో మా నాయకుడు నర్సారెడ్డి గారిది మా అంక్ష రెడ్డి గారి ఫోటో పెట్టి పాలాభిషేకం చేసుకుంటూ ఉండండి ప్రతిరోజు ఫోటోలలో సోషల్ మీడియాలో రోజు హల్చల్ చేసుకోండి ఈ రెండున్నర కాంగ్రెస్ పాలనలో పేద కుటుంబాలకు ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తుంటే గత ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో దళిత ముఖ్యమంత్రిని మీ కేసీఆర్ చేయలేదు. నిరుద్యోగ భృతి 3000 ఇస్తానని ఇవ్వని మీరు దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తానని ఇవ్వని మీరు డబుల్ బెడ్ రూములు ఏ గ్రామానికి కూడా ఇవ్వని మీరు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని సంపూర్ణంగా చేయలేకపోయినారు మీరు చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఇన్ని ఎగ్గొట్టారు మీరు మతి లేని మాటలు మాట్లాడి మీ దీ=ూ పార్టీని పలచన చేసుకుంటున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు కొనాయిపల్లి సర్పంచ్ రాములు వెంకటాపురం ఉప సర్పంచ్ బూరి కరుణాకర్ పెరక మహేష్ మండల యూత్ అధ్యక్షులు రాయవరం వెంకట్ గుర్రం ఎల్లం అనిల్ ఐలయ్య కుకునూరు పల్లె 2మాజీ ఎంపీటీసీ రేడ్డమైన రవీందర్ మార్కెట్ డేరెక్టర్ రవి ఇండ్ల కనకయ్య చిన్న కిష్టాపూర్ సంతోష్ రెడ్డి ప్రవీణ్ జయపాల్ రెడ్డి సుధాకర్ రెడ్డి మాత్ పల్లి రాజలింగం లింగము మెదిలిపూర్ అంజనేయులు మంగోల్ ఎల్లు శ్రీనివాస్ రెడ్డి లగిశెట్టి మహేందర్ ఉప సర్పంచ్ రవి లాజిశెట్టి బాలరాజు లకుడారం కంకణాల మల్లేశం మెరుగు కర్ణాకర్ బచ్చలి బాబు బచ్చలి శివ చిరవైన మహేష్ కందూరి మహేష్ తిప్పరం బ్రాహ్మచారీ తదితరులు పాల్గొన్నారు

# సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





నకిరేకల్ మార్చి 27(విజన్ ఆంధ్ర ):శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శివాలయం నందు, సాయిబాబా ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని, కేతేపల్లి మండలం బండపాలెం గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం . ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారి ఆశీస్సులు తీసుకుని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ధర్మం, న్యాయం, సత్యం మార్గంలో నడిచిన శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు.అలాగే రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, రైతులు యువత మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ ఫలాలను పొందాలని ప్రార్థించారు.

# కనుల పండుగా ఇల్లందకుంటలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ముత్యాల తలంబ్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సిపి గౌష్ ఆలం..

కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో) ఇల్లందకుంట, మార్చ్ 27 : ఆశేష భక్తజనం,వేదమంత్రాలు తాళాలు తప్పట్ల మధ్య సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది,కరీంనగర్ జిల్లా నుంచియే కాక వరంగల్ హనుమకొండతో పాటు ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు,కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం కనుల పండువగా సాగింది,భద్రాచలం తర్వాత రెండవ అతిపెద్ద కళ్యాణ మహోత్సవం ఇల్లందకుంటలో జరుగుతుండడంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణానికి తరలివచ్చారు,రాష్ట్ర బీసీ రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు పూలమాలలు సమర్పించారు,జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పూలమాలలు సమర్పించారు,వారంతా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, వేద మంత్రోచ్చారణల మధ్య సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అర్చకులు అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు,ప్రతి ఏట నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా కళ్యాణ మహోత్సవం వైభవంగా సాగింది,ప్రతిఘట్టం భక్తులను ఆకట్టుకుంది,కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మికత వాతావరణం నెలకొంది,మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురా బాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,



పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు,వేలాదిమంది భక్తులు దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు,జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి,కళ్యాణం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు,వి ఐపి లు ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు,భక్తుల సౌకర్యార్థం షామియానాలు,చలువ పందిళ్ళు భారీకేడ్లు, కార్పెట్లు ఏర్పాటు చేశారు,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం,తాగునీటి వసతి కల్పించారు,మంత్రి పొన్నం ప్రభాకర్ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు,వివిధ మార్గాల ద్వారా కళ్యాణానికి హాజరయ్యే భక్తుల కోసం పలు ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ చేయించారు,ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు, ఏసిపి మాధవి, దేవస్థానం ఈవో సుధాకర్, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పలువురు సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో అపూర్వ స్పందన

### తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



విజన్ ఆంధ్ర(27)హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు అనూహ్యస్పందన లభిస్తున్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు, శుక్రవారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, వార్డు మెంబర్ నుండి మంత్రి వరకు అందరి భాగ స్వామ్యంతో ఈకార్యక్రమం అప్రతి హతంగా కొనసాగుతుందని,ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు విశేష స్పందన లభిస్తుందని మార్చి 6 తేదీ నుండి 15వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విభాగాలలో కలిపి, 1,06,598 ఫైళ్ళ క్లియరెన్స్ జరగడం ఒక రికార్డు అని అన్నారు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెండింగ్ లో ఉన్న అన్ని పనులను పూర్తిచేసే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందని, 99రోజులు పాటు నిర్వహించనున్న శానిటేషన్ డ్రైవ్ కువిశేష స్పందన వస్తుందని, వార్డు మెంబర్లు మంత్రులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్య క్రమాల్లో భాగస్వాములు అవుతున్నారని, ప్రభుత్వానికి చేరిన లెక్కల ప్రకారం మొత్తం 455.44 టన్నుల ఘన వ్యర్థాలను తొలగించినట్లు, మార్చి 19 నుండి 22 వరకు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 70 లక్షల మంది రైతులకు ఎకరానికి 6000 చొప్పున 3500 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లభిస్తుందని అన్నారు, ఆధునిక సాగు విధానాలు వ్యవసాయ యంత్రాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు మూడు రోజులపాటు రైతు మేళాలు నిర్వహించి విజయ వంతంగా ముగించినట్లు, అదే విధంగా సిద్దిపేట ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి ప్రారంభించారని, పలు నీటి సరఫరా భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులు 50 పడకల సమీకృత ఆయుష్ ఆసుపత్రులు, యూపీహెచ్ఎస్సి భవన నిర్మాణం, 200 కోట్లతో గజ్వేల్ నియోజక వర్గంలోని కొండపాకలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసి డెన్షియల్ పాఠశాల శంకు స్థాపనకు నోచుకున్నాయని, ఇక వ్యాధుల వ్యాప్తి నియంత్రణ పశు జనన నియంత్రణ ఈ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి ఫ్రైడే డ్రై డే అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని ప్రోత్స హించేందుకు హ్యాపీ సండే కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు, ఇది ఇలా ఉండగా జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నాటికి అన్ని జిల్లాలలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల కోసం శంకు స్థాపనలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఇందుకు సంబంధించి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని 99 రోజుల కార్యకరణ పర్యవేక్షణకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ప్రత్యేక డ్యాష్ బోర్డు రూపొందించారని, మంత్రులందరూ తమ జిల్లాలలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందించదగ్గ విషయమని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు

# కమనీయం రాములోరి కళ్యాణం....

### అత్యంత వైభవంగా జరిగిన కళ్యాణ వేడుకలు గోపాల్ వాడలో ఆకట్టుకున్న చిన్నారి కూచిపూడి నృత్యం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 27,(విజన్ ఆంధ్ర ): శ్రీ రామనవమి పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని పలు ఆలయాల్లో అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. శుక్రవారం పునర్వసు నక్షత్రాయుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున ఉదయం 11 గం ల 45 ని, లకు శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం ను పట్టణంలోని గోపాల్ వాడ లోగల శ్రీ శ్రీ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ లో ఆలయ అర్చకులు నరసింహ చార్యులు ఆధ్వర్యంలో రాములోరి కళ్యాణం భక్తుల సమక్షంలో ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. దేవుని కళ్యాణం గూర్చి భక్తులకు సవివరంగా తెలియజేస్తూ కళ్యాణం జరిపారు. జీలకర్ర, బెల్లం, కన్యాధానం విశిష్టతను తెలియజేశారు. ఓవైపు మండపంలో కళ్యాణం జరుపుతూనే మరోవైపు చిన్నారి అనవి చేసిన కూచిపూడి నృత్యం అందరిని అలరించింది.భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు ఎల్ ఈ డి స్క్రీన్ లు ఏర్పాటు చేయడంతో కల్యాణ తంతు ప్రతి ఒక్కరు విక్షించారు. ఈ కల్యాణ వేడుకల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ పాల్గొన్నారు.సీతా రాముల



కళ్యాణం పురస్కరించుకొని లోక కళ్యాణర్థం ఆలయ అర్చకులు హోమం నిర్వహించారు. భక్తులకు వడపప్పు, బెల్లం పానకం అందించారు.నంతరం అన్నదానం చేపట్టారు.

ఉత్సవ మూర్తుల విగ్రహాలు ఊరేగింపు...

కళ్యాణం అనంతరం ఆలయ నిర్వాహకులు ఉత్సవ మూర్తుల విగ్రహాలను పుర వీధుల గుండ (పల్లకి సేవా) ఊరేగింపు నిర్వహించారు.రామ నామస్మరణతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయింది. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్వాహకులు, హనుమాన్ మాలధారణ స్వాములు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉన్నతంగా రాణించాలి

### మధ్యాహ్న భోజనంపై సమగ్ర పరిశీలన పప్పులు, ఉల్లిగడ్డలు సహా ఇతర సరుకుల నాణ్యత తనిఖీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

పాలకుర్తి, మార్చి27(విజన్ ఆంధ్ర): పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి, చదువులో ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకాక్షించారు.శుక్రవారం, జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రం పరిధిలో గల సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ (బాలికల) పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాలలోని కిచెన్ (వంటశాల)ను, భోజనశాలను ప్రత్యేకంగా పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై కలెక్టర్ సమగ్ర తనిఖీ నిర్వహించారు. వంట చేసే విధానం, ఆహారం ఉడికించే విధానం, ఉపయోగిస్తున్న బియ్యాన్ని, పప్పులు, ఉల్లిగడ్డలు, తదితర సరుకుల నాణ్యతను పర్యవేక్షించారు.వంటశాలలో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, అన్ని పాత్రలు, వంట గది పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఆహారం తయారీలో కూడా నాణ్యతాప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని ఆదేశించారు. ఆహారం రుచిగా,



శుభ్రంగా, సమయానికి అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అత్యంత జాగ్రత్తగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు (అటెండెన్స్) వివరాలను పరిశీలించారు. ఈ మేరకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన కుకింగ్ సిబ్బంది పనితీరును కూడా పరిశీలించి, పలు సూచనలు చేశారు.అదే విధంగా పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. రేపటి పరీక్షల నేపథ్యంలో వారు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకుంటూ, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై, మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకొని, పునశ్చరణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ తనిఖీలో ప్రిన్సిపల్ స్వరూప, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యునిపై దాడి ఘటనలో నిందితులపై కఠిన చర్యలు

### జిల్లాలో వైద్య సేవలకు ఎటువంటి అంతరాయం లేదు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా, మార్చి 27,(విజన్ ఆంధ్రా); జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యునిపై గురువారం చోటుచేసుకున్న దాడి ఘటనను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తీవ్రంగా ఖండించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేస్తూ, ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదని హెచ్చరించారు. అరాచకానికి పాల్పడే వారిపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోందని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో జిల్లాలో వైద్య సేవలకు ఎటువంటి అంతరాయం కలగలేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు యథావిధిగా పనిచేస్తున్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సాధారణ ఓపీ సేవలతో పాటు అత్యవసర వైద్య సేవలు కూడా నిరంతరాయంగా కొనసాగుతున్నాయని వివరించారు. ప్రజారోగ్యానికి భంగం కలగకుండా



అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, వైద్యులకు రక్షణ కల్పించడంతో పాటు శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఊట్కూర్,లో శ్రీరాములోరి కళ్యాణవైభోగమే..

### కన్నుల పండువగా కలశం ఊరేగింపు

ఊట్కూర్, మార్చి 27 ( విజన్ ఆంధ్ర):
నారాయణపేటజిల్లాఊట్కూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఊట్కూర్ మండల కేంద్రంలో ని పాతపేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉదయం ఆంజనేయస్వామి దేవాలయంనుండి సీతారాముల ఉత్సాహ విగ్రహాలను ఊరేగించగా మంగళ హారతులు డప్పు మేళ తాళాల మధ్య గోశాల ఆంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లి కలశం ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువచ్చారు. గీతాంజలి పాఠశాల విద్యార్థులు చేపట్టిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సీతారాముల కళ్యాణం పురస్కరించుకొని ప్రతి ఏడాది మాదిరిగా ఎస్ ఎస్ కే సమాజం ఆధ్వర్యంలో సీతమ్మ రాములవారికి పట్టు వస్త్రాలు శ్రీ అంబాభవాని మాత దేవాలయం నుండి డప్పు మేళాల తాళాల మధ్య పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు తీసుకువచ్చారు. అనంతరం ఆంజనేయస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం ఉత్సవం అత్యంత వైభవంగా కొనసాగింది. పురోహితుల ఆధ్వర్యంలో కళ్యాణం సాంప్రదాయబద్ధంగా వైభవంగా



నిర్వహించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి కళ్యాణోత్సవాన్నితిలకించారు. గీతాంజలి పాఠశాల విద్యార్థులు దేవాలయ ప్రాంగణంలో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులనుఆలరించాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి, సీతారాముల కళ్యాణం ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

# ఎన్ఐటీ వరంగల్‌లో ఇండస్ట్రీ అకాడమియా ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్ నిర్వహణ



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చి 27 ( విజన్ ఆంధ్ర ): ఇండస్ట్రీ అకాడమియా ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్ మూడవ ఎడిషన్ 2026 మార్చి 27న ఉదయం 9.30 గంటలకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్‌లోని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్డ్ రీసెర్చ్ & ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ విభాగం, సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ తో కలిసి, పరిశ్రమ అకాడమియా అనుసంధానాన్ని బలోపేతం చేయడానికి చేపట్టిన వార్షిక ఫ్లాగ్‌షిప్ కార్యక్రమంగా నిర్వహించింది. ఈ కాన్‌క్లేవ్‌లో పరిశ్రమ, అకాడమియా మరియు పరిశోధనా సంస్థల ప్రముఖులు పాల్గొని, పరస్పర సహకారాన్ని మరింతగా పెంపొందించడం, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి వేగవంతం చేయడం, ఆవిష్కరణల ఆధారిత అభివృద్ధిని ప్రోత్సహించడం వంటి అంశాలపై చర్చించారు. సాంకేతిక సెషన్లు, ప్యానెల్ చర్చలు, స్టార్టప్ ప్రదర్శనలు మరియు టెక్నాలజీ స్టాల్స్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇవి అత్యాధునిక ఆవిష్కరణలను ప్రదర్శించడానికి మరియు పరస్పర సంభాషణలకు ఉత్తమ వేదికగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా, సంస్థ కమ్యూనికేషన్ మరియు అవుట్‌రీచ్ సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఉపయోగపడే అత్యాధునిక ఎల్ఈడి బోర్డ్‌ను ప్రారంభించారు.డైరెక్టర్ మాట్లాడుతూ ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుభుధి సభను ఆహ్వానిస్తూ, అకాడమిక్ పరిశోధనలను వాస్తవ ప్రపంచానికి అనువైన పరిష్కారాలుగా మార్చిడి చేయడంపై సంస్థ కట్టుబాటును వ్యక్తం చేశారు. సాంకేతిక విద్యాసంస్థల పాత్ర తరగతి గదులు మరియు ప్రయోగశాలలకు మాత్రమే పరిమితం కాకుండా, సమాజం మరియు పరిశ్రమ ఎదుర్కొనే సవాళ్లకు పరిష్కారాలు అందించడంలో కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. "ఆవిష్కరణ ఒక గమ్యం కాదు. అది ఒక క్రమశిక్షణ. ఎన్ఐటీ వరంగల్‌లో ప్రతి ఆలోచనను ప్రపంచానికి చేరే మార్గంలో నడిపించే వాతావరణాన్ని నిర్మించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఐ ఏ ఐ సి ద్వారా పరిశ్రమతో కలిసి భవిష్యత్తును నిర్మించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాము." ఆయన సంస్థలో పెరుగుతున్న పరిశ్రమ ప్రాయోజిత పరిశోధనల గురించి, విస్తరిస్తున్న ఇన్క్యుబేషన్ వ్యవస్థ గురించి, మరియు ట్రాన్స్‌లేషనల్ రీసెర్చ్‌లో ముందంజలో నిలవాలనే లక్ష్యాన్ని వివరించారు. పరిశ్రమ భాగస్వాములను వ్యూహాత్మక భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కీనోట్ ప్రసంగం అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (అంఫ్ ) సీఈఓ డా. శివకుమార్ కల్యాణరామన్ ఆన్‌లైన్ ద్వారా కీలక ప్రసంగం అందించారు. భారతదేశం పరిశోధన రంగంలో వేగంగా ఎదుగుతున్నదని, సమస్యల ఆధారిత మరియు సహకార పరిశోధన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. "ప్రపంచ పరిశోధనలో భారతదేశానికి ఇది కీలక సమయం. అకాడమియా తమ ప్రతిభను ఉపయోగించి వాస్తవ సమస్యలకు పరిష్కారాలు అందించడానికి అవసరమైన వనరులు, స్వేచ్ఛ మరియు పరిశ్రమ అనుసంధానాన్ని కల్పించడమే అంఫ్ లక్ష్యం. ఇయక్ వంటి వేదికలు ప్రయోగశాల నుండి మార్కెట్ వరకు అనుసంధానానికి కీలకంగా ఉంటాయి."

ఆయన పరిశోధకులు అంఫ్ నిధుల అవకాశాలను వినియోగించుకోవాలని, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పరిశోధన ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అలాగే, ఎన్ఐటీ వరంగల్ పరిశ్రమ ప్రాయోజిత పరిశోధనలో సాధించిన విజయాలను ప్రశంసించారు.

ప్రత్యేక ప్రసంగం : ఫిలిప్స్ టౌన్సెండ్ అసోసియేట్స్ ఇన్క్, ఎల్ & టీ హెవీ ఇంజినీరింగ్ మరియు ఆసెట్ లక్స్‌కు సలహాదారుగా ఉన్న శ్రీ వినాయక్ మరాఠే తన ప్రత్యేక ప్రసంగంలో పరిశ్రమ దృష్టికోణాన్ని స్పష్టంగా వివరించారు. తన అనుభవాన్ని ఆధారంగా తీసుకొని, పరిశోధనను ప్రచురణలకే పరిమితం చేయకుండా, వాస్తవ వినియోగానికి తీసుకురావాల్సిన అవసరాన్ని ఆయన తెలిపారు. "పరిశ్రమకు కేవలం పట్టభద్రులు కాకుండా సమస్యలను పరిష్కరించే నైపుణ్యం కలిగిన ఆవిష్కర్తలు అవసరం. అకాడమియా పరిశ్రమతో సమాన భాగస్వామిగా పనిచేయాలి." ఇయక్ వంటి కార్యక్రమాలు అకాడమియా - పరిశ్రమల మధ్య స్థిరమైన సంభాషణ మరియు సహకారాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆయన అభినందించారు.

ప్రధాన అంశాలు : టెక్నాలజీ స్టాల్స్ & ఇన్నోవేషన్ ప్రదర్శనలు: స్మార్ట్ సిస్టమ్స్, సస్టైనబుల్ ఇంజినీరింగ్, హెల్త్‌కేర్ టెక్నాలజీస్, ఏఐ ఆధారిత పరిష్కారాల ప్రదర్శనలు

ఇంటరాక్టివ్ చర్చలు: ఐపీఆర్ కమర్షియలైజేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్, సంయుక్త ఆర్ & డి ఫండింగ్‌పై చర్చలు

డిపార్ట్‌మెంట్లు & సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రదర్శనలు: ప్రస్తుత ప్రాజెక్టులు, ఇన్క్యుబేటెడ్ స్టార్టప్స్, పరిశ్రమ భాగస్వామ్య అవకాశాల ప్రదర్శన : ఈ కాన్‌క్లేవ్ ద్వారా ఎన్ఐటీ వరంగల్ ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం మరియు ప్రభావవంతమైన పరిశోధన మరియు సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలనే తన కట్టుబాటును మరొకసారి చాటుకుంది.

## రామలయంలో డోలారోణం



నారాయణపేట మార్చి 27 (విజన్ ఆంధ్ర) : బ్రాహ్మణ వాడి రామాలయంలో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా అర్చకులు రాఘవేంద్ర సీతారామ లక్ష్మణుల మూల విరాట్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళల జ్యోలా పాటలతో మంగళ హరతులతో స్వామి వారి డోలా రోహణం వైభవంగా నిర్వహించారు అనంతరం సర్వదర్శనం పాణకం వితరణ తోపాటు భక్తులకు అన్నదానం చేశారు

## కొనసాగుతున్న యన్ యస్ యస్ వేసవి ప్రత్యేక శిబిరం



నారాయణపేట ప్రతినిధి మార్చ్ 27 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెర్సీ వసంత అధ్వర్యంలో వేసవి ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఏడు రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం యూనిట్ - 3 వాలంటీర్లు గ్రామంలో సామాజిక సర్వే చేశారు. ఇంటింటికీ తిరుగుతూ ఇంట్లో ఎంత మంది ఉన్నారు చదువుకున్న వారు ఎంత మంది చదువుకోను వారు ఎంత మంది ఉద్యోగం ఎవరైనా చేస్తున్నారా ఎమైన సమస్యలు ఉన్నాయా అంటూ అక్షరాస్యతపై సర్వే చేశారు. అలాగే గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సలహా మేరకు గ్రామంలో మరుగుదొడ్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి చుట్టుపక్కల మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. యన్ యస్ యస్ ప్రోగ్రాం అధికారి సంగీత, కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, యన్ యస్ యస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో శ్రీ సీతారామ కళ్యాణ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల మార్చి 27( విజన్ ఆంధ్ర): గద్వాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల పట్టణంలో, వివిధ గ్రామాలలో పలు దేవాలయాలలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామచంద్రుడు సీతమ్మ వారి కళ్యాణ మహోత్సవం వేడుకల్ల పాల్గొన్నారు. పలు దేవాలయాలలో కమిటీ వారు ఎమ్మెల్యే కి స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరామనవమి హిందువులకు ఒక ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 :15 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. శ్రీరామనవమిని ప్రతి సంవత్సరం వేడుకగా జరుపుకుంటారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రతి గ్రామంలో దేవాలయం దగ్గర గా ప్రజలు సీతారాముల కళ్యాణం పచ్చని పందిరిలో, పచ్చని తోరణాలతో మంగళ వాయిద్యాలతో వేదమంత్రాల సాక్షిగా ప్రజలందరి సమక్షంలో కన్నుల పండగ దేవుడు శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ వారి కళ్యాణం వీక్షించడానికి అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.వారి పవిత్ర బంధం అజరామరమైనది, భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమైనది. ఆ సీతారాముల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గం రైతులు పాడి పరిశ్రమ, విద్యా, వైద్య, అన్ని రంగాలలో వ్యాపార సంస్థలు దినదిన అభివృద్ధి చెందాలి ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు, గద్వాల పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణానికి హజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి, మార్చి 27, (విజన్ ఆంధ్ర): గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ముది రాజ్ భవనంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీతా రాముల కళ్యాణం కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రాణాలను కాపాడుతున్న ఆదిలాబాద్ 108 సేవలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన అత్యవసర సేవా వ్యవస్థ



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 26, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా 108 అత్యవసర అంబులెన్స్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తూ, ప్రాణాలను కాపాడే యజ్ఞంలో అద్భుతమైన సేవలను అందిస్తున్నాయి. ప్రతి క్షణం విలువైన అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనతో ప్రజలకు నమ్మకంగా నిలుస్తూ, 108 సేవలు తమ ప్రత్యేక గుర్తింపును మరింత బలపరచుకున్నాయి. మార్చి 2025 నుండి ఫిబ్రవరి 2026 వరకు మొత్తం 30,414 కేసులను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఈ బృందం తన సేవా నిబద్ధతను చాటింది. ఇందులో ప్రాణాపాయ స్థితుల్లో ఉన్న రోగులకు అత్యంత వేగంగా స్పందించడం గమనార్హం.

- ట్రామా (నాన్-వాహన ప్రమాదాలు): 1747
- కార్డియాక్ అత్యవసరాలు: 2125
- పాయిజనింగ్ కేసులు: 1164
- కన్వల్షన్స్ (ఫిట్స్): 1051
- ఆత్మహత్యాయత్నాలు: 491
- స్ట్రోక్ (ప్యారాలిసిస్): 218
- జంతువుల దాడులు: 574
- అగ్ని ప్రమాదాలు/బర్న్స్: 60

ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు మాత్రమే కాదు ఇవి వేలాది కుటుంబాలకు తిరిగి ఆశను అందించిన జీవ రక్షణ గాథలు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మార్గదర్శకత్వంలో 108 సేవలు మరింత సమర్థవంతంగా అమలవుతూ, ప్రతి కేసులో ప్రాణాలను కాపాడే దిశగా పనిచేస్తున్నాయి. ఈ విజయానికి ప్రధాన స్తంభాలుగా నిలిచిన 108 జిల్లా మేనేజర్ సురం శేఖర్ మరియు ప్రోగ్రామ్ మేనేజర్ సమ్రాట్ తమ సమర్థ నాయకత్వంతో సేవలను కొత్త స్థాయికి తీసుకెళ్లారు. వారి పర్యవేక్షణ, కట్టుదిట్టమైన ప్రణాళికలు, మరియు టీమ్‌పై ఉన్న పట్టుదల వల్ల ఆదిలాబాద్ జిల్లా 108 సేవలు రాష్ట్రంలోనే ఉత్తమ పనితీరును కనబరుస్తున్నాయి. ప్రత్యేకంగా పైలట్లు మరియు ఈ.యం టి లు తమ ప్రాణాలను పణంగా పెట్టి, రాత్రింబవళ్లు సేవలందిస్తూ ప్రతి కాల్‌ను ప్రాణ రక్షణ అవకాశంగా తీసుకుంటున్నారు. వారి అంకితభావం, సేవా స్ఫూర్తి వల్లే ఈ విజయ గాథ సాధ్యమైంది. "ప్రతి కాల్ ఒక ప్రాణం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఆదిలాబాద్ 108 సేవలు, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలతో రాష్ట్రానికి మార్గదర్శకం

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ ఆటలో నేషనల్ లెవెల్‌లో ప్రతిభ కనబరచిన కార్తీక్



బజార్ హత్నూర్, మార్చి 26, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామంలో గల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన... వాలీబాల్ ఆటలో నేషనల్ లెవెల్మోడల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు ఆటల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా కీర్తి ప్రతిష్టలు పెంచుతున్నారు. పాఠశాల కు చెందిన విద్యార్థి కార్తీక్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ ఆటలో నేషనల్ లెవెల్ లో ఆడి అతని ప్రతిభ కనబరిచినాడు. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ మా ప్రధానోపాధ్యాయుని,కోచ్‌ల సహకారం చాలా ఉంది అని...మా కోచ్ కార్తీక్ సార్ స్వస్థలం పాండిచ్చేరి అని 2,3 నెలల్లో తెలుగు నేర్చుకొని మాకు చక్కటి మార్గదర్శనం అందిస్తున్నారు అని హెచ్.యం.సార్ క్రీడలలో పాల్గొనేందుకు ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్థిక సహాయం అందించే గొప్ప గురువు అని అన్నాడు..విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ఆసక్తిని గమనించి హెచ్ .యం సార్ సహకారం తో నైపుణ్య శిక్షణను అందిస్తున్నానని జాతీయ స్థాయిలో విద్యార్థి కార్తీక్ ఆడడం జరిగిందని రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో జాతర్ల విద్యార్థి నిలబడతాడని అన్నారు. పాఠశాల హెచ్.ఎం.కిషన్ రెడ్డి మాట్లాడుతూ పదోన్నతి పై జాతర్ల క్రీడా పాఠశాల కు రావడం జరిగింది అని ఈ క్రీడా పాఠశాల ఆటల్లో ఉత్తమ క్రీడా కారులను తయారు చేసే పాఠశాల అని పాఠశాల నుండి క్రీడలలో ఉత్తమ ప్రతిభ గల 20 మంది విద్యార్థులు ఉండడం జాతీయ ,రాష్ట్ర స్థాయిలో తమ తమ ప్రతిభను కనబరచడం చాలా గొప్ప విషయం అని అన్నారు..ఇందుకు సహకరిస్తున్న ఉన్నత అధికారులకు ధన్యావాదాలు అని అన్నారు.

## తండ్రి ఆటో డ్రైవర్...కొడుకు క్రీడల్లో మేటి



బజార్ హత్నూర్, మార్చి 26, (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని జాతర్ల గ్రామంలో గల మోడల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థి కోట్నాక్ జాకేష్ ప్రతిభ కనబరిచారు... అథ్లెటిక్స్ లో అండర్ 14 లో ఆడి బంగారు పతకాన్ని సాధించాడు.. ఈ సందర్భంగా జాకేష్ పాఠశాల హెచ్.యం కిషన్ రెడ్డి సహకారం ...కోచ్ సాహుల్ చక్కటి శిక్షణ తాను బంగారు పతకాన్ని సాధించేలా చేశాయని...ముందు ముందు అంతర్జాతీయ స్థాయిలో ఆడి రాష్ట్ర,దేశ కీర్తిని పతాక స్థాయిలో నిలబెట్టాలనేది తన లక్ష్యం అన్నారు.. హెచ్.యం.మాట్లాడుతూ... ఈ మా క్రీడా పాఠశాల నుండి విద్యార్థులు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచి...జాతీయ స్థాయిలో నిలవడం శుభపరిణామమని విద్యార్థులకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు...కోచ్ సాహుల్ మాట్లాడుతూ...నేను పంజాబ్ రాష్ట్రం నుండి ఈ పాఠశాలకు కోచ్ గా రావడం జరిగింది అని...ఇక్కడి విద్యార్థుల్లో చాలా క్రీడా ప్రతిభ దాగి ఉందని...వారిని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆడించి రాష్ట్ర ,దేశ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తున్నానని..ఇందుకు పాఠశాల హెచ్ .యం కిషన్ రెడ్డి సార్ ,వార్డెన్ కృష్ణారావు సార్ , జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరీ రాజేష్ సార్ లు పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. విద్యార్థి తండ్రి కోట్నాక్ జంగు మాట్లాడుతూ... తన విద్యార్థి దశలో జాతీయ స్థాయిలో ఒక్కసారైనా ఆడాలని కలగన్నాను..కానీ నా కల నెరవేరలేదు అని...ఇప్పుడు నా కుమారుడు జాతీయ స్థాయిలో అథ్లెటిక్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరచి అండర్ 14 లో బంగారు పతకం సాధించడం తో ....తన కల తన కుమారుని ద్వారా నెరవేరిందని...ఆనందం వ్యక్తం చేస్తున్నాడు..

## వివో బిల్డింగ్ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



ముధోల్:27మార్చ్:విజన్ ఆంధ్ర : ముధోల్ మండలంలోని విట్టోలి గ్రామానికి మంజూరైన రూ. 10 లక్షల నిధులతో వివో బిల్డింగ్ పనులకు ఎమ్మెల్యే రామారావు పటేల్, స్థానిక సర్పంచ్ కాలేవార్ రుచిత - దిగంబర్ శుక్రవారం భూమి పూజను చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..మహిళా సంఘాల బలోపేతానికి, వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యత ప్రమాణాలతో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. దీంతో గ్రామంలో డ్రైనేజీ, తాగునీటి ఎద్దడి ఉందని ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సర్పంచ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో శిరీష, ఏపీ ఎం గురు చరణ్, పంచాయతీ సెక్రెటరీ అనూష,నాయకులు లక్ష్మీ నర్సగౌడ్,సత్య గౌడ్, గ్రామస్తులు నారాయణరెడ్డి, శంకర్ పటేల్,బాలాజీ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## వీధి కుక్కల నుండి ప్రజల ప్రాణాలను కాపాడండి సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ



పట్టణ కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో వీధి కుక్కల బెడద ప్రతి కాలనీలో వీధి కుక్కలు కోతులు తో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నార పాలకులు అధికారులు పట్టణ ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తూ కుక్కలకు కోతులకు కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు వచ్చిన అధికారులు పాలకులు, ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తున్నారు ఎన్నికల ముందు వాట్సాప్ లలో నాయకులు కుక్కలను పడుతున్నట్టుగా పోజులిచ్చిరతప్ప ఎక్కడి కుక్కలు అక్కడనే ప్రజల మధ్యలో తిరుగుతున్నా పట్టించుకున్న నాయకులే లేరు మొన్న ఎన్నికల ముందు కూడా కుక్కలను కోతల నుండి ప్రజలను కాపాడుతామని పాలకులు ప్రజలకు హామీలు ఇచ్చారు అయినా కుక్కలకు కోతులకు సంతాన ఉత్పత్తి కాకుండా వ్యాక్సిన్సు కరిచిన వ్యాక్సిన్సు మందులు ఇవ్వాలని సిపిఐఎం పట్టణ కమిటీ డిమాండ్ చేస్తుంది ప్రజలన కోతులు కుక్కలు కరిచిన ప్రభుత్వమే వైద్యం చేయిస్తూ కనుగుడ్డు చూపు పోడగొట్టుకున్న ఆ బాలుడికి 10 లక్షల రూపాయలు ఎక్స్రేషియా ఇవ్వాలని మరియు బాలునికి మంచి రెసిడెన్షియల్ స్కూల్లో విద్యను అందించాలని కోరుతున్నాం వారం రోజులలో కోతులను కుక్కలను పురవీధుల నుండి వేరువేయాలని డిమాండ్ చేస్తున్నాం తారకరామ నగర్ ఆర్ బి నగర్ పునరావతం కాకుండా చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున మున్సిపల్ ఆఫీసు ముందు ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

## క్యాంప్ ఆఫీసు ఇంచార్జిగా సిరిగిరి నర్సింగ్ రావు నియామకం



మల్కాజిగిరి, మార్చి 27, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు క్యాంప్ ఆఫీసు ఇంచార్జిగా సీనియర్ నాయకుడు సిరిగిరి నర్సింగ్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మైనంపల్లి హనుమంతరావు ఆయనకు బాధ్యతలు అప్పగించారు. ఆయనకు సహాయకులుగా పార్థసారథి, రాందాస్ సంతోష్ ముదిరాజ్ అందుబాటులో ఉంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులందరూ సిరిగిరి నర్సింగ్ రావును కలిసి శాలువాతో సన్మానించి, హార్దిక శుభాకాంక్షలు తెలియచేశారు.

## రామాలయంలో జిల్లా ఎస్పీ పూజా కార్యక్రమాలు

### జిల్లా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక హౌసింగ్ బోర్డ్ లోని శ్రీ రామాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, శుక్ర వారం శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో శ్రీరామచంద్ర పట్టాభిషేకము, కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలు శాంతి భద్రతలను కాపాడుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్య దేవాలయాల వద్ద, ర్యాలీ ల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పాపిరెడ్డి నగర్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



కూకట్ పల్లి విజన్ ఆంధ్ర) మార్చ్ 27: శ్రీరామ నవమి సందర్భంగా శేరిలింగంపల్లి శాసన సభ్యులు పి ఏ సి చైర్మన్ అరెకేపూడి గాంధీ పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయం లో జరిగిన శ్రీ సీత రామచంద్ర స్వామి కల్యాణం పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు ఆలయ సభ్యులతో కలిసి పాల్గొని ఆలయంలో ఆ స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గాంధీ ఆ స్వామి వార్లను ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్యాంగడ్ హత్య కేసును ఛేదించిన నిర్మల్ టౌన్ పోలీసులు ఇద్దరు నిందితులు అరెస్ట్

## చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యం నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్

నిర్మల్ జిల్లా, మార్చి 27,(విజన్ ఆంధ్రా); 24-03-2026 రోజున నిర్మల్ పట్టణంలోని శ్యామ్ గడ్ సమీపంలో కోట వెనుక భాగంలో జరిగిన హత్య కేసును జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ పర్యవేక్షణలో నిర్మల్ టౌన్ పోలీసులు చాక చక్యంగా సి.సి ఫుటేజీ ఆధారంగా ఛేదించారు. కేసు వివరాల ప్రకారం, నిందితులుA-2 గుపాల్వాడ్ శ్రీనివాస్,A-3 వెంకటేష్,A-4 రాజు,మృతుడు గజానంద్ వీరందరూ A`1 అయిన తిరుమల అనే మహిళతో ఒకరికి తెలియకుండా మరొకరు అక్రమ సంబంధాలు కొనసాగించారు. ఈ విషయం బయటపడడంతో మృతుడు గజానంద్-1 తిరుమల తనకే సొంతమని భావించి మిగతా నిందితులతో, మృతుడు గజానంద్ తరచూ మిగతా వారితో గొడవలు పడేవాడు. ఈ వివాదం కారణంగా తేది: 24-03-2026 రోజున నిందితులు అందరూ కలిసి మృతునికి బాగా మద్యం తాగించి అనంతరం, మృతుడిని బలవంతంగా శ్యామ్ గడ్ సమీపంలోని కోట వెనుక ప్రాంతానికి తీసుకెళ్లి,



కట్టెలతో కొట్టి, బీరు సీసాలతో గాయపరిచి హత్య చేసి, శవాన్ని నీటి గుంతలో పడవేసి అక్కడి నుండి పరారయ్యారు. ఈ ఘటనపై తేది: 25-03-2026 రోజున మృతుడి మేనత్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేయబడింది. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరా దృశ్యాలను విశ్లేషించి నిందితులను గుర్తించిన పోలీసులు A-1 తిరుమల, A`2 గుపాల్వాడ్ శ్రీనివాస్‌లను అరెస్ట్ చేశారు. మిగిలిన నిందితులు A-3 వెంకటేష్ A -4 రాజు పరారీలో ఉండగా, వారిని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ మాట్లాడుతూ హత్య వంటి ఘోర నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, నిందితులు ఎంతవరకు దాగినా చట్టం నుండి తప్పించుకోలేరని తెలిపారు. ఈ కేసును తక్కువ సమయంలోనే ఛేదించడం పోలీసుల సమన్వయంతో జరిగిన కృషి ఫలితమని పేర్కొన్నారు. ప్రజలు చిన్నచిన్న వివాదాలను హింసాత్మక మార్గాల్లో పరిష్కరించుకోవడం వల్ల ఇలాంటి తీవ్రమైన పరిణామాలు చోటు చేసుకుంటాయని, ఎలాంటి సమస్యలు ఉన్నా చట్టబద్ధ మార్గాల్లోనే పరిష్కారం కోరాలని సూచించారు. మిగతా పరారీలో ఉన్న నిందితులను కూడా త్వరలోనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కేసు ఛేదనలో నిందితులను చాకచక్యంగా పట్టుకోవడంలో కృషి చేసిన ఇన్‌స్పెక్టర్లు కృష్ణ, సమ్మయ్య, ఎస్.ఐ సుమాంజలి, సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో అపూర్వ స్పందన

## తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



విజన్ ఆంధ్ర(27)హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు అనూహ్యస్పందన లభిస్తున్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు, శుక్రవారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, వార్డు మెంబర్ నుండి మంత్రి వరకు అందరి భాగ స్వామ్యంతో ఈకార్యక్రమం అప్రతి హతంగా కొనసాగుతుందని,ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు విశేష స్పందన లభిస్తుందని మార్చి 6 తేదీ నుండి 15వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విభాగాలలో కలిపి, 1,06,598 ఫైళ్ళ క్లియరెన్స్ జరగడం ఒక రికార్డు అని అన్నారు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెండింగ్ లో ఉన్న అన్ని పనులను పూర్తిచేసే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందని, 99రోజులు పాటు నిర్వహించనున్న శానిటేషన్ డ్రైవ్ కువిశేష స్పందన వస్తుందని, వార్డు మెంబర్లు మంత్రులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్య క్రమాల్లో భాగస్వాములు అవుతున్నారని, ప్రభుత్వానికి చేరిన లెక్కల ప్రకారం మొత్తం 455.44 టన్నుల ఘన వ్యర్థాలను తొలగించినట్లు, మార్చి 19 నుండి 22 వరకు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 70 లక్షల మంది రైతులకు ఎకరానికి 6000 చొప్పున 3500 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లభిస్తుందని అన్నారు, ఆధునిక సాగు విధానాలు వ్యవసాయ యంత్రాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు మూడు రోజులపాటు రైతు మేళాలు నిర్వహించి విజయ వంతంగా ముగించినట్లు, అదే విధంగా సిద్ధిపేట ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి ప్రారంభించారని, పలు నీటి సరఫరా భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులు 50 పడకల సమీకృత ఆయుష్ ఆసుపత్రులు, యూపీహెచ్‌ఎస్సి భవన నిర్మాణం, 200 కోట్లతో గజ్వేల్ నియోజక వర్గంలోని కొండపాకలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసి డెన్షియల్ పాఠశాల శంకు స్థాపనకు నోచుకున్నాయని, ఇక వ్యాధుల వ్యాప్తి నియంత్రణ పశు జనన నియంత్రణ ఈ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి ఫ్రైడే డ్రై డే అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని ప్రోత్స హించేందుకు హ్యాపీ సండే కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు, ఇది ఇలా ఉండగా జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నాటికి అన్ని జిల్లాలలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల కోసం శంకు స్థాపనలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఇందుకు సంబంధించి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని 99 రోజుల కార్యకరణ పర్యవేక్షణకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ప్రత్యేక డ్యాష్ బోర్డు రూపొందించారని, మంత్రులందరూ తమ జిల్లాలలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందించదగ్గ విషయమని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు

# 28, 29న వికసిత్ భారత్ యువ పార్లమెంట్‘ కార్యక్రమం




హైదరాబాద్ మార్చ్ 2026 విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ): భారతదేశాన్ని వికసిత్ భారత్ గా 2047 కాల్లా తీర్చిదిద్దాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పంలో భాగంగా దేశ భవిష్యత్తు ఆయన యువతను అన్ని విధాలుగా ప్రోత్సహించి సమర్థులుగా తీర్చిదిద్దడం, అనే సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంలో భాగంగా, మై భారత్ తెలంగాణ, నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి లో నిర్వహిస్తున్న ‘వికసిత్ భారత్ యువ పార్లమెంట్‘ కార్యక్రమాల గురించి వివరించడానికి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. గురువారంనాడు మై భారత్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం, అస్మాన్‌గఢ్, మలక్‌పేట, హైదరాబాద్ లో సహాయ సంచాలకులు అసిస్టెంట్ డైరెక్టర్, మై భారత్ , తెలంగాణ రాష్ట్రం రాజేష్ కుమార్, టి. యెషయా, జిల్లా యువజన అధికారి, మై భారత్ , రంగారెడ్డి జిల్లా, ఖుష్బూ గుప్తా, జిల్లా యువజన అధికారి, మై భారత్ , హైదరాబాద్ జిల్లా, ఎం. రఘు బాబు, జిల్లా యువజన అధికారి, మై భారత్ , కరీంనగర్ జిల్లా అధికారులు ఈ సంధర్భంగా మాట్లాడుతూ, ఈనెల 28,29 మార్చి 2026 తేదీలలో, హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల డాక్టర్ ఎంసిఆర్ హెచ్ అర్ డి ఇన్‌స్టిట్యూట్‌లో ‘విక్సిత్ భారత్ యువ పార్లమెంట్‘ కార్యక్రమం గురించి వివరించారు, రెండు రోజుల పాటు నిర్వహించే ఈ వికసిత్ భారత్ యువ పార్లమెంట్ కార్యక్రమం ‘ పోస్టర్ “ ను ఈ సంధర్భంగా వారు ఆవిష్కరించారు. మై భారత్ ఆధ్వర్యంలో యువతలో నాయకత్వపు విలువలను, పోటీని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలుపుతూ, గతంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ వికసిత్ భరత్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో గెలిచిన ఐదుగురు విజేతలు ఈ వికసిత్ భారత్ యువ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తారని, ఇందులో గెలుపొందిన ముగ్గురు విజేతలు ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో భవిష్యత్తులో పాల్గొంటారని తెలిపారు . ఈ రెండు రోజుల యువజన ఉత్సవం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభాపతి, గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది యువ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నాయకత్వ పటిమను, భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమంలో అతిథిగా ఐఏఎస్ అధికారి, జేష్ రంజన్ పాల్గొంటారని తెలియజేశారు.

# ఇంచర్లలో కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



ములుగు మార్చి 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):ములుగు మండల ఇంచర్ల గ్రామంలో సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ అధ్యక్షతనశ్రీ సీతా రామాంజనేయ స్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ యువకుల కోలాట నాట్యాలతో మహిళల శ్రీ సీతారామ నామ స్మరణలతో భక్తకోటి యొక్క ఆధ్యాత్మిక ఆహ్లాదకర ఆనందకర ధూప, దీప, నైవేద్యాలతో బ్రాహ్మణోత్తముల వేదమంత్రోచ్చరణల మధ్య శ్రీ సీత రామచంద్రమూర్తుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించి న గ్రామ ఉప సర్పంచ్ మామిడి అశోక్ సర్పంచ్ మాట్లాడుతూ శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే వంటి శ్లోకాల శ్రవణం,శ్రీరామ భజన కీర్తనలు భక్తకోటి స్తోత్రారాధనల మధ్య చూపరులకు కనువిందు చేసే విధంగా శ్రీ సీతారామచంద్రమూర్తుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం అత్యంత సంతోషకరంగా ఉందని, శ్రీరాముడు నిజమైన గొప్ప ప్రజా పరిపాలకుడనీ ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన చక్రవర్తి అని లోక కళ్యాణం కోసం ఎన్నో కష్టాలను భరించి త్యాగనిరతితో కూడిన వారి పవిత్ర బంధం అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడానికి సహకరించి కళ్యాణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఆద్యాంతం భక్తిశ్రద్ధలతో పర్యవేక్షించిన ఉప సర్పంచ్ , మామిడి అశోక్ , వార్డు సభ్యులు శ్రీనివాస్, మనోహర్ ,లక్ష్మణ్, రవి, నరేందర్, రోజా రాణి ,లావణ్య, రజిత, విజయ లకు ఉత్సవ కమిటీకి, గ్రామ పెద్దలకు, భక్తులకు, , ప్రత్యేక భక్తిశ్రద్ధలతో పాల్గొని సహకరించిన గ్రామ (యూత్) కు , ఈ ఉత్సవ అన్నదాత కోరండ్ల యుగంధర్ రెడ్డి వారి కుటుంబానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# హరనాథ్ రచించిన “నా ఆడుగులటువైపే“ కవితా సంపుటి పుస్తకావిష్కరణ






హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ): శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది, శ్రీరామ నవమి పండుగలను పురస్కరించుకొని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమి సహకారంతో హైదరాబాద్ పాత నగర కవుల వేదిక, సమ్మక్క సారక్క డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త నిర్వహణలో కవి సమ్మేళనం కార్యక్రమం, సాహిత్యంలో ఎంతో అపార అనుభవం ఉన్న ప్రముఖ కవి, రచయిత డాక్టర్. కొరుప్రోలు హరనాథ్ రచించిన “నా ఆడుగులటువైపే“ కవితా సంపుటి పుస్తకావిష్కరణ, అంకితోత్సవం కార్యక్రమం సాహితీ ప్రియులు, ప్రముఖుల సమక్షంలో శోభాయమానంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం నగరంలోని రవీంద్రభారతి మొదటి అంతస్తు, కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ఈ కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ రచయిత కాంచనపల్లి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా కవి, సినీ గేయ రచయిత. జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ, హాజరై రచయిత డాక్టర్. కొరుప్రోలు హరనాథ్ రచించిన “నా ఆడుగులటువైపే“ కవితా సంపుటి పుస్తకాన్ని ఆనందోత్సాహాల మధ్య ఆవిష్కరించారు. ఎంతో ఘనంగా నిర్వహించిన ఈ కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన మహోన్నత వ్యక్తి, అసాధారణమైన రియల్టర్, డైనమిక్ లీడర్, సమ్మక్క సారక్క డెవలపర్స్, ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ “సబితా రెడ్డి“ పని, సమగ్రతను గొప్ప ఆలోచనలు, చేస్తున్న సేవా కార్యక్రమాలకు సంతోషిస్తూ ఆమెపై ఎంతో గొప్ప అభిమానంతో తన కవితా సంపుటి “నా అడుగుల టువైపే“ ను సబితా రెడ్డి కి డాక్టర్. కొరుప్రోలు హరనాథ్ అంకితం ఇచ్చారు. సంధర్భంగా శ్రవణానందకరంగా కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అతిథుల సమక్షంలో సాహితీవేత్తలకు, కవులకు షాల్, మొమెంటో లను సమ్మక్క సారక్క డెవలపర్స్, ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సబితా రెడ్డి ప్రధానం చేసి వారిని ఘనంగా సత్కరించారు. కవితా సంపుటిని స్వీకరించిన సబితా రెడ్డి స్పందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, ఈ కార్యక్రమం తమకు ఎంతో ఆనందాన్ని అందజేసిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకి తమ వంతు బాధ్యతగా సహాయ, సహకారాలను భవిష్యత్తులో కూడా అందిస్తామని సబితా రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ గాయత్రి కాలేజ్ ప్రిన్సిపల్, డాక్టర్. జాన్, ప్రముఖులు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కవులు ఈ కవి సమ్మేళనం పాల్గొన్నారు. అలాగే సాహితీవేత్తలు, కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# జిల్లాల్లో ఇంధనం, గ్యాస్‌కు కొరత లేదు

**కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వినియోగదారులకు విజ్ఞప్తి**

**అనవసర ఆందోళనతో నిల్వ చేసుకోవద్దు..**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లాల్లో గృహావసరాలకు ఎల్.పి.జి సిలిండర్లకు గాని పెట్రోల్, డీజిల్ కు ఎలాంటి కొరత లేదనీ ప్రజలు వదంతులు నమ్మి ప్రస్తుత అవసరం లేకున్న ముందస్తు కొనుగోలుకు ప్రయత్నం చేయవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో అవసరానికి అనుగుణంగా పెట్రోల్, గ్యాస్ నిలువలు ఉండటంతో పాటు అవసరానికి మించి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాలతో పాటు వనపర్తి జిల్లాకు ఎప్పటికప్పుడు డిమాండుకు అనుగుణంగా సరఫరా అవుతున్నాయని, భవిష్యత్తులో సైతం ఎలాంటి కొరత ఏర్పడటానికి అవకాశం లేదన్నారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మి ప్రస్తుతం అవసరం లేకున్న అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్ల మాత్రమే సమస్యలు వస్తాయని తెలిపారు. ప్రస్తుతం కమర్షియల్ సిలిండర్ల సరఫరా సైతం పెంచడం జరిగిందన్నారు. ప్రజలు వదంతులు నమ్మవద్దని, గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ కు జిల్లాలో ఎలాంటి లోటు లేదని తెలియజేశారు.

# మేడారంలో రూ 200 కోట్ల స్కాం పూజారి కొడుకు ప్రమాదానికి మంత్రి సీతక్కదే బాధ్యత

- రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి
- సీతక్క కాంగ్రెస్ సర్కారు వనదేవతలనూ వదల్లేదని ఆగ్రహం
- మంత్రి పొంగులేటితో కలిసి రూ 200 మింగేశారని ఆరోపణ
- మంత్రుల అవినీతికి బాలుడు కాళ్లు విరిగిపోయాయని మండిపాటు



ములుగు మార్చి 27 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడారం సమ్మక్క సారలమ్మ అభివృద్ధి పనుల పేరుతో మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వం రూ 200 కోట్ల కుంభకోణం చేసిందని రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ఆరోపించారు. శతాబ్దాల పాటు నిలిచిపోయేలా పనులు చేస్తున్నామని సర్కారు గొప్పలు చెప్పుకున్నదని జాతర పూర్తైన వారం రోజులకే అక్కడ రాతి కట్టడాలు కూలిపోయాయన్నారు. అయినా కూడా సర్కారు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఇప్పుడు ఏకంగా ఆలయ పూజారి రమేష్ కుమారుడు తన కాళ్లను కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు రూ 200 కోట్లు మింగేసి పూర్తిగా నాణ్యతాలోపంతో పనులు చేశారని మండిపడ్డారు. సర్కారు అవినీతికి ఏకంగా ఆలయ పూజారి కుమారుడు ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఈ ఘటనకు మంత్రి సీతక్కే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాలుడికి పూర్తిగా ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలని.. వారి కుటుంబాన్ని కూడా ఆర్థిక ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కమిషన్లకు ఆశపడి అత్యంత దారుణంగా నాణ్యతా లోపంతో పనులు చేసినందుకు వనదేవతలను, అవమానించినందుకు గిరిజన బిడ్డలకు, యావత్ తెలంగాణ సమాజానికి మంత్రి సీతక్క క్షమాపణలు చెప్పాలన్నారు. అయినదానికి కాని దానికి తాను గిరిజన బిడ్డనంటూ సింపథి ప్రయత్నాలు చేసే సీతక్క వనదేవతల గద్దెల నిర్మాణంలో మాత్రం ఆ విషయం మరిచిపోయారని కేవలం కమిషన్ల గురించే ఆలోచించినట్టుగా అక్కడి పనులు ప్రమాదాలను చూస్తే అర్థమవుతోందన్నారు. నిర్మాణాలు నాణ్యతా లోపంతో ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ ముందే హెచ్చరించిందని సతీష్ రెడ్డి అన్నారు. స్వయంగా తమ పార్టీ నాయకులు అక్కడికి వెళ్లి మరీ ప్రపంచానికి చూపించారన్నారు. అయినా కూడా సర్కారు గానీ స్వయంగా ఆదివాసీ బిడ్డనని చెప్పుకునే సీతక్క కూడా స్పందించకపోవడం దారుణమన్నారు. హెచ్చరించిన తర్వాత కూడా నాణ్యతా లోపంపై, సదరు కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోకపోవడంతోనే ఇప్పుడు బాలుడు కాళ్ల కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మేడారం అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతీ దానికి ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను నియమించే రేవంత్ రెడ్డి వెంటనే మేడారం పనులపై సిట్ దర్యాప్తునకు గానీ సిట్టింగ్ జడ్జితో గానీ దర్యాప్తునకు ఆదేశించాలన్నారు. లేకపోతే ఈ అవినీతిలో ముఖ్యమంత్రితో సహా కేబినెట్ మొత్తానికి భాగస్వామ్యం ఉందని భావించాల్సి వస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు.

# 3 వేల చదరపు గజాల పార్క్ స్థలం కాపాడిన హైడ్రా



మల్కాజిగిరి, మార్చి 27, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఆర్ కే పురం & ఎస్ వీ ఆఫీసర్స్ కాలనీలో 3 వేల చదరపు గజాల పార్క్ స్థలాన్ని హైడ్రా అధికారులు కాపాడారు. శుక్రవారం హైడ్రా అధికారులు ఇక్కడ పర్యటించి పార్క్ ల్యాండ్‌గా గుర్తించబడిన సుమారు 3,000 చదరపు గజాల స్థలం (సై. నెం. 195/1 & 196/1), ఆక్రమణలను నిరోధించారం. ఈ స్థలంలో బోర్డ్ పాతి, దీని చుట్టూ ఇనుప స్తంభాలను ఏర్పాటు పాతారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్కులు, చెరువులు, బహిర్భూమి ఆక్రమణలను సహించేది లేదని, గట్టి నిఘా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, జోనల్ ఇన్స్పెక్టర్ విజయ్ ఆదిత్య, హైడ్రా టీమ్ అధికారులను, ఆర్.కె. పురం ఆఫీసర్స్ కాలనీ ప్రెసిడెంట్ ఆర్ ఆర్ మహాపాత్ర, కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు మోహన్ యాదవ్ , రమేష్ యాదవ్ , శ్రీనివాస్ , యాదవ్, డీకే సింగ్, పీకే సింగ్, అభిజిత్, భట్టాచార్జీ , సునీల్ కుమార్ ఝా , దేవకి తార, గౌరీప్రియా, మధు సూదన్, సుభాష్ సింగ్ , గణేశ్వర్, పెరుమాళ్, ప్రకాష్ మీనన్, నరేందర్ శర్మ , అక్షయ్ పాండ, నాగ ప్రసాద్, గోపు రమణారెడ్డి, రమేస్ జీ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గాల వారిగా బస్సుల అవసరాలు ,కొత్త రూట్లు ,బస్ స్టేషన్ల అభివృద్ధి పై ఆర్టీసీ కార్యాచరణ

**మహా లక్ష్మీ ద్వారా పెరుగుతున్న రద్దీ పై ప్రయాణికులకు మౌలిక సదుపాయాల కల్పన పై ఆర్టీసీ యాక్షన్ ప్లాన్**

**వారంలో మహిళా సమైక్య సంఘాల ద్వారా వివిధ జిల్లాలకు 350 ఆర్టీసీ బస్సులు**

**మహబూబ్ నగర్, వరంగల్ , నిజామాబాద్ జిల్లా మంత్రులు ,ఎమ్మెల్యేలు తో ఆర్టీసీ అధికారుల సమక్షంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖాముఖి**



నిజామాబాద్ మార్చ్26:( విజన్ ఆంధ్ర ): మహా లక్ష్మీ పథకం ద్వారా ఉమ్మడి జిల్లాల వారిగా ప్రతి నియోజకవర్గంలో అవసరమైన ఆర్టీసీ పరమైన అంశాలపై ఉమ్మడి జిల్లాల వారిగా అసెంబ్లీ మీటింగ్ హాల్ లో మహబూబ్ నగర్, వరంగల్ , నిజామాబాద్ జిల్లాల ప్రజా ప్రతినిధులతో రెండవ రోజు ఆర్టీసీ ఉన్నతాధికారులు సమక్షంలో నియోజకవర్గానికి కావలిసిన ఆర్టీసీ అవసరాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు.సమావేశంలో మంత్రులు జూపల్లికృష్ణారావు,వివేక్ వెంకట్ స్వామి, సీతక్క , వాకిటి శ్రీహరి లు పాల్గొని ఇంచార్జి గా ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలతో పాటు వారి నియోజకవర్గాల్లో కావాల్సిన వాటిపై అధికారులను కోరారు. మహబూబ్ నగర్ జిల్లా పై మంత్రులు జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరిలు మాట్లాడుతూ జిల్లాల్లో కొత్త రూట్ లలో బస్సులు కావాలని ,విద్యార్థుల కాలేజీ సమయానికి బస్సులు నడపాలని సూచించారు. చిన్న పల్లెలకు మినీ బస్సులు నడిపేలా ప్రణాళికలు రూపొందించాలని తాను ఇంచార్జి మంత్రి గా ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో బస్సుల కెనెక్టివిటీ పెంచాలని కోరారు. చెన్నూరు లో బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని ,ఇంచార్జి మంత్రి గా ఉన్న ఉమ్మడి మెదక్ జిల్లాలో కొత్త రూట్లలో బస్సులు నడిపించాలని సూచించారు. ములుగు జిల్లాలో ఏటూరు నాగారం బస్ డిపో ములుగు జిల్లా కేంద్రానికి మంజూరైన బస్ స్టేషన్ పనులు ఆలస్యంగా నడుస్తున్నాయని వాటి పనులు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయం వద్ద శాశ్వత పరిష్కారంగా బస్ స్టేషన్ నిర్మించాలని కోరారు. అందుకు దేవాదాయ శాఖ ,టూరిజం నుండి ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు.శని, ఆదివారాల్లో హనుమకొండ నుండి మేడారం కి బస్సులు వేయాలని కోరారు.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తన నియోజకవర్గంలోని రేగొండ లో శంకుస్థాపన చేసుకున్న బస్ స్టేషన్ పనులు వేగవంతం చేయాలని కోరారు. వరంగల్ లో కాకతీయ యూనివర్సిటీ కి ప్రత్యేక బస్సులు నడిపించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. పురాతన హనుమకొండ బస్ స్టేషన్ మోడర్న్ బస్ స్టేషన్ గా మార్చాలని వర్షకాలంలో వరద లో బస్ స్టేషన్లో కి నీళ్ళు వస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. హనుమకొండ బస్ స్టేషన్ ను అభివృద్ది చేస్తే ఆర్టీసీ కమర్షియల్ గా ఆదాయం వస్తుందన్నారు. నర్సంపేట బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కోరారు. నెక్కొండ బస్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని నెక్కొండ నర్సంపేట మధ్య జల్లి గ్రామంలో ఉన్న ఆర్టీసీ స్థలంలో బస్ స్టేషన్ నిర్మించాలని కోరారు. మహబూబాద్ లో ఆరు కొత్త రూట్ లలో బస్సులు వేయాలని ఎమ్మెల్యే మురళీ నాయక్ కోరారు. కొత్త రూట్లలో బస్సులు వేయాలని కోరారు,వర్ధన్నపేట లో ఉన్న ఆర్టీసీ స్థలంలో డ్రైవర్ శిక్షణ స్కూల్ ఏర్పాటు చేయాలని కొత్త రూట్ లలో బస్సులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు.పాలకుర్తి బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు. జనగామ నియోజకవర్గంలో అదనపు బస్సులు వేయాలని ,కొమురవెల్లి బస్ స్టేషన్ ఆధునీకరించాలని కోరారు. హుస్నాబాద్ ,సిద్దిపేట డిపో నుండి జనగాం కి రావాల్సిన బస్సులు పెంచాలని కోరారు. జనగాం ,హైదరాబాద్ జాతీయ రహదారి పై పెంబర్తి వద్ద బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.నిజామాబాద్ జిల్లా నుండి ఎల్లారెడ్డి లో గత ఏడాది అధునాతన బస్ స్టేషన్ నిర్మించడం వల్ల ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. తమ నియోజకవర్గంలో కొత్త రూట్ లు ,కొత్త బస్సులు , బస్ స్టేషన్లు కావాలని అడిగారు. బాన్సువాడ నియోజకవర్గానికి అదనపు బస్సులు కావాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కోరారు.పురాతన నిజామాబాద్ బస్ స్టేషన్ ను అధునాతన హంగులతో నిర్మించాలని కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి స్థలం ఉందని ఎమ్మెల్యే ధన్పల్ సూర్యనారాయణ తెలిపారు. ఇప్పుడున్న బస్ స్టేషన్ ను క్లీన్ చేయించడం,డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు చేయడం ,పార్కింగ్ సౌకర్యాలు లేవని తెలిపారు. ఆర్మూర్ బస్ స్టేషన్ శిథిలావస్థకు చేరుకుందని కొత్త బస్ స్టేషన్ నిర్మించాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ , కరీంనగర్ , ఆదిలాబాద్ రూట్ లో ఉన్న స్థలంలో బస్ డిపో నిర్మించాలని కోరారు. ఆర్టీసీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని ఆర్టీసీకి అదనపు ఆదాయం వస్తుందన్నారు. గద్వాల నియోజకవర్గం తెలంగాణ లో చివర ఉండడం రాయలసీమ , కర్ణాటక రాయచూరు కి దగ్గర లో ఉండడం వల్ల ఆర్టీసీ అదనపు బస్సులు నడిపించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ కోరారు. బార్డర్ గ్రామాల్లో నైట్ హాల్ట్ బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి అదనంగా 10 కొత్త బస్సులు కావాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కోరారు. తిమ్మాజిపేట లో పాత బస్ స్టేషన్ అభివృద్ధి చేసుకుని అక్కడ పెండింగ్ లో ఉన్న సీసీ వర్క్ కంప్లీట్ చేయాలని కోరారు. స్కూల్ టైమింగ్స్ లో బస్సులు పెంచాలని కోరారు. దేవరకద్ర బస్ స్టేషన్ కి బస్సులు వెళ్ళడం లేదని అక్కడికి బస్సులు వచ్చేలా చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. కొత్తకోట బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్మాణాలు చేపట్టాలని కోరారు. అదనపు బస్సులు కావాలని కోరారు. రాయచూర్ బస్సులు రాకపోవడంతో మహబూబ్ నగర్ బస్సులు దేవరకద్ర పట్టణం గుండా పోవాలని సూచించారు. వనపర్తి టౌన్ వైడింగ్ జరిగినప్పటికీ డిపో సెట్ బ్యాక్ కాలేదని సమస్య పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు. డిపో కోసం 20 ఎకరాల స్థలం కేటాయించామని దానిని అక్కడికి మార్చాలన్నారు. వనపర్తి ఉమ్మడి జిల్లాలో పెద్ద నియోజకవర్గం అని అదనంగా 10 బస్సులు కావాలని కోరారు. అలంపూర్ లో బస్సులకు ఇబ్బంది ఉందని చాలా గ్రామాలకు బస్ కనెక్టివిటీ లేదని బస్సులు వేయాలని ఎమ్మెల్యే విజయుడు విజ్ఞప్తి చేశారు. అలంపూర్ కి బస్ డిపో కావాలని విజ్ఞప్తి చేశారు. జడ్చర్ల బస్ డిపో కావాలని ఎమ్మెల్సీ అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో బస్ స్టేషన్ అభివృద్ధి చేయడంతో పాటు అక్కడి నుండి యాదగిరిగుట్ట కి ప్రత్యేక బస్సులు నడపాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కడ్తాల్ లో బస్ స్టేషన్ నిర్మించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.అమన్ గల్ లో ఆర్టీసీ స్థలంలో కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరికల్ లో బస్ స్టేషన్ అభివృద్ధి చేయాలని ,నారాయణపేట బస్ డిపో ముందు ఉన్న ఖాళీ స్థలంలో కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని నియోజకవర్గంలో అదనపు బస్సులు మంజూరు చేయాలని కోరారు.అచ్చంపేట నుండి హైదరాబాద్ వెళ్ళే రూట్ లో వెల్తురు, ఉప్పునూతల లో బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరారు.అచ్చంపేట, కొల్లాపూర్, లింగాల ,రాయవరం మధ్య బస్సులు నడపాలని సూచించారు. వచ్చే వారం రోజుల్లో మహిళా సమైక్య సంఘాల నుండి 350 బస్సులు ప్రారంభం అవుతున్నాయని మహబూబ్ నగర్ జిల్లాలో మండలానికి ఒకటి చొప్పున బస్సులు కేటాయిస్తున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహా లక్ష్మీ పథకం ద్వారా పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతున్నామని కొత్త రూట్ లలో బస్సులు నడుపుతున్నామని అందువల్లే గ్రామాల్లో కావలసిన కొత్త రూట్ లు ,బస్ స్టేషన్ల అభివృద్ధి పై ప్రజా ప్రతినిధులు ద్వారా వినతులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బస్ స్టేషన్ లలో టాయిలెట్స్ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్టీసీ విస్తించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి,అనిరుధ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి ,వంశీ కృష్ణ ,మేఘా రెడ్డి ,బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ,విజయుడు , చిట్టెం పర్ణిక రెడ్డి ,వరంగల్ నుండి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి,యశస్విని రెడ్డి,మురళి నాయక్,దొంతి మాధవ రెడ్డి, కే ఆర్ నాగరాజు ,రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ , నిజామాబాద్ జిల్లా నుండి ఎమ్మెల్యేలు రాకేష్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, దన్ పాల్ సూర్యనారాయణ, మదన్ మోహన్ లు,స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడిలు , ఆర్ఎం లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం-బస్తర్ కారిడార్ ను నాలుగు లైన్లుగా విస్తరించాలీ ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి




ఖమ్మం బ్యూరో మార్చ్ 27 (విజన్ ఆంధ్ర): తెలంగాణ, మధ్య భారతానికి వ్యూహాత్మక జీవనాధారమైన ఖమ్మం- బస్తర్ కారిడార్‌ను వెంటనే నాలుగు లేన్లుగా విస్తరించాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. తూర్పు తెలంగాణ, దానిని ఆనుకుని ఉన్న ప్రాంతాలలో అనుసంధానం, భద్రత, ఆర్థికాభివృద్ధిపై ప్రత్యక్షంగా ప్రభావం చూపే ఒక కీలకమైన మౌలిక సదుపాయాల లోపం గురించి దృష్టి సారించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. హై- స్పీడ్ కారిడార్ల ద్వారా హైదరాబాద్ నుండి ఖమ్మం వరకు ఉన్న రహదారి మార్గంలో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తున్నదన్నారు. అయితే, ఖమ్మం వెలుపల కొత్తగూడెం-భద్రాచలం ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతాల అనుసంధానం నిర్లక్ష్యానికి గురైందన్నారు. వ్యూహాత్మకంగా ఇది అత్యంత కీలకమైన ఒక జీవనాడి అని, దీనిని ఒడిషా వైపు కూడా అనుసంధానం చేయొచ్చని ఎంపీ రవిచంద్ర తెలిపారు.రాజ్యసభలో శుక్రవారం ఆయన జీరో అవర్ లో మాట్లాడుతూ, ఈ కారిడార్ కేవలం ఒక రహదారి మాత్రమే కాదని,ఇది తెలంగాణ- ఛత్తీస్‌గఢ్-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అనుసంధానించే వ్యూహాత్మకమైనదని చెప్పారు. ఈ నెట్‌వర్క్‌కు కొత్తగూడెం కేంద్ర బిందువుగా ఉంటుందన్నారు. సింగరేణి బొగ్గు క్షేత్రాలు, థర్మల్ విద్యుత్ ప్లాంట్లు, ప్రధాన పరిశ్రమలకు నిలయమైన కొత్తగూడెం-పాల్వంచలు తెలంగాణ పారిశ్రామిక, ఇంధన వెన్నెముకగా ఉన్నాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్నా కూడా ఖమ్మం దాటాక ఈ ప్రాంతంలో రహదారి మౌలిక సదుపాయాలు సరిగా లేవని ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ ప్రాంతం గుండా వెళ్లే వాహనాలు తరుచూ ట్రాఫిక్ రద్దీలో చిక్కుకోవాల్సి వస్తున్నదని వివరించారు. ఖమ్మం-కొత్తగూడెం-భద్రాచలం-బస్తర్ కారిడార్ ను వెంటనే నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నాలుగు లేన్ల కారిడార్ కొత్తగూడెంను త్రిరాష్ట్ర లాజిస్టిక్స్ కేంద్రంగా రూపుదాల్చి రాష్ట్రాల మధ్య బొగ్గు, ఖనిజాలు, అటవీ ఉత్పత్తులు, పారిశ్రామిక వస్తువుల నిరాటంక రవాణాను సులభతరం చేస్తుందని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఈ రహదారి అత్యంత గిరిజన, వెనుకబడిన ప్రాంతాల గుండా వెడుతుందని, ఈ అనుసంధానాన్ని బలోపేతం చేయడం ద్వారా ఈ వర్గాలను ప్రధాన ఆర్థిక వ్యవస్థలో ఏకీకృతం చేయొచ్చని,విద్య, ఆరోగ్య సంరక్షణ, మార్కెట్లను మరింత మెరుగుపరుస్తుందని చెప్పారు బస్తర్,సుక్మా వైపు విస్తరించి ఉన్న ప్రాంతాలతో సహా ఇది నక్సల్ ప్రభావిత ప్రాంతమని, మౌలిక సదుపాయాలు కేవలం అభివృద్ధి మాత్రమే కాదు అని,అవి భద్రతా దళాలకు, పరిపాలనకు, స్థిరత్వానికి ఒక వ్యూహాత్మక అవసరం అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అదనంగా ఈ కారిడార్ హైదరాబాద్ నుండి బస్తర్ అనుసంధాన్ని మరింత బలోపేతం చేసి, దీనిని ప్రత్యక్ష ఆర్థిక, మానవతా జీవనాడిగా మారుస్తుందని ఆయన వివరించారు. ఇప్పటికే ఖమ్మం వరకు పటిష్టమైన కారిడార్లను నిర్మించామని, అత్యంత కీలకమైన లోపించిన అనుసంధానాన్ని బలోపేతం చేయడం ద్వారా ఈ దార్శనికతను పూర్తి చేయాల్సి ఉందని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారుఈ కారిడార్ ఆర్థిక, సామాజిక వ్యూహాత్మక ప్రాముఖ్యతను గుర్తించి, దీనిని నాలుగు లేన్లుగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం తగు ప్రాధాన్యతనిచ్చి అనుమతులు మంజూరు చేయాల్సిందిగా ఆయన కోరారు.దీంతో,మూడు రాష్ట్రాల అనుసంధానానికి, అభివృద్ధికి కొత్తగూడెం కేంద్ర బిందువుగా ఆవిర్భవిస్తుందని ఎంపీ వద్దిరాజు వివరించారు.

## ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0"లో భారీ సైబర్ మోసం బట్టబయలు

### 13 మంది అరెస్ట్,రూ" 138 కోట్ల లావాదేవీల గుట్టురట్టు




కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మార్చ్ 27..కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. "ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0"లో భాగంగా నిర్వహించిన విస్తృత దర్యాప్తులో మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు నిర్వహిస్తున్న భారీ సైబర్ ముఠాను గుర్తించారు. మొత్తం 24 మంది నిందితులను గుర్తించగా, అందులో 13 మందిని శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ ముఠా ద్వారా సుమారు రూ" 138 కోట్ల భారీ లావాదేవీలు జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ముఖ్యంగా రత్నాకర్ బ్యాంక్ (ఆర్బీఎల్) వర్చువల్ ఖాతాల ద్వారా ఈ అక్రమ లావాదేవీలు కొనసాగినట్లు అధికారులు తెలిపారు.ఈ కేసులో పోలీసులు మొత్తం 8 కేసులు నమోదు చేశారు. క్రైమ్ నంబర్లు 68/2026, 69/2026, 71/2026, 73/2026, 74/2026, 75/2026, 76/2026, 77/2026. ఈ కేసులన్నింటిలో భారత న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 112, 318(4)తో పాటు ఐటీ యాక్ట్ సెక్షన్ 66-డి కింద నిందితులపై చర్యలు చేపట్టారు. రత్నాకర్ బ్యాంక్ (ఆర్బీఎల్), రాపిడ్ గ్రో వర్చువల్ ఖాతాల ద్వారా ఈ మోసాలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. దర్యాప్తులో నిందితులు అత్యంత ప్రణాళికాబద్ధంగా పని చేసినట్లు తేలింది. సమన్వయకర్తలు మ్యూల్ ఖాతాల ఏర్పాటును పర్యవేక్షించగా, మధ్యవర్తులు అమాయక ప్రజలను డబ్బు ఆశ చూపించి వారి పేర్లతో బ్యాంక్ ఖాతాలు తెరిపించారు. ఖాతాదారులు తమ వ్యక్తిగత ఖాతాలను నేరగాళ్లకు అప్పగించి, వాటి ద్వారా సైబర్ మోసాల సొమ్మును విదేశాలకు మళ్లించినట్లు పోలీసులు వెల్లడించారు.అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి: బండారి సాయిరాం (30) వెల్గటూర్, జగిత్యాల; అనుమాండ్ల రంజిత్ (36) గోపులాపూర్, బుగ్గారం, జగిత్యాల; అలిగేటి మల్లేశం (37) ధర్మారం, పెద్దపల్లి; బోగ రాకేష్ (35) జగిత్యాల; బండి ప్రణయ్ (25) వెదిరె, రామడుగు, కరీంనగర్. బ్యాంకు అధికారులలో భువనగిరి కళ్యాణ్ (52) హన్మకొండ,. ఆర్బీఎల్ బ్యాంక్ మేనేజర్; అయేషా బేగం (30) కరీంనగర్. ఖాతాదారులలో విభూది రాంకుమార్ (37) ధర్మారం, పెద్దపల్లి; నతర్ల శ్రీనివాస్ (39) లక్ష్మీపూర్, జగిత్యాల; కర్రే రాజు (35) వరంగల్; కల్లెడ మహేందర్ (36) జగిత్యాల; కొండ్ర నరహరి (37) జగిత్యాల; కల్లెడ రాజేష్ (27) జగిత్యాల ఉన్నారు.పోలీసుల ప్రాథమిక విచారణలో వర్చువల్ ఖాతాల ద్వారా రు" 12,25,31,665, అలాగే ఆర్బీఎల్ బ్యాంక్ మ్యూల్ ఖాతాల ద్వారా రు" 125,80,71,688 లావాదేవీలు జరిగినట్లు బయటపడింది. మొత్తంగా సుమారు రూ" 138 కోట్ల మేర ఈ అక్రమ లావాదేవీలు జరిగినట్లు నిర్ధారించారు.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ ప్రజలకు కీలక హెచ్చరిక జారీ చేశారు. కొద్దిపాటి కమిషన్ ఆశతో తమ బ్యాంక్ ఖాతాలు, ఏటిఎం కార్డులు లేదా లాగిన్ వివరాలను ఇతరులకు ఇవ్వవద్దని సూచించారు. తెలియని వ్యక్తుల పేరుతో ఖాతాలు తెరిస్తే, వారు కూడా నేరస్తులుగా పరిగణించబడతారని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని, దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## ఖిల్లా రామాలయ అభివృద్ధికి కేంద్ర పథకాలు

**- రూ. 10కోట్లతో అభివృద్ధి చేయాలన్నదే నా సంకల్పం..**

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా...**



నిజామాబాద్ మార్చ్27:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో ఖిల్లా రామాలయ అభివృద్ధికి కేంద్ర పథకాలు అందేలా చూస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. శ్రీరామ నవమిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఖిల్లా రామాలయంలో నిర్వహించిన కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ...ఆలయ అభివృద్ధి కోసం తాను సంకల్పంతో ఉన్నానని, కేంద్ర సహకారం తీసుకొని 10 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధానంగా ప్రసాద్ స్కీమ్ తో దేశంలోని అనేక ఆలయాలు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయన్నారు. అలాగే ఖిల్లా రామాలయ భూములను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి కలిసికట్టుగా ముందుకెళ్లాలన్నారు. రామాలయానికి రోప్ వే తెచ్చేందుకు కూడా తనవతు ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రామాయణంతో కుటుంబ విలువలు, గౌరవం, భక్తి ప్రాముఖ్యత తెలుస్తుందన్నారు. ప్రధానంగా శ్రీరాముడు ధర్మానికి ప్రతీక...ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఇప్పటికే ఆధ్యాత్మికం వైపు అడుగులు వేస్తోందని, ఎంతో సంతోషించాల్సిన విషయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్పే అర్చనా చిరంజీవి, బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి, నాయకులు ఇల్లెందుల ప్రభాకర్, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం చూతము రారండి

**చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం**

**కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, కౌన్సిలర్లు**

**దాతల సహకారంతో భక్తులకు అన్నదానం**

**కళ్యాణ మహోత్సవానికి భారీగా తరలివచ్చిన ప్రజలు భక్తులు**



రంగారెడ్డి బ్యూరో, మార్చ్ 27(విజన్ ఆంధ్ర): శ్రీరామ నవమి పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలోని చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి రాములవారి కళ్యాణం కన్నుల పండుగ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య. ప్రమోద్, సునీల్ మరియు భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయం నుండి శ్రీ రాముని విగ్రహాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సీతమ్మ విగ్రహాన్ని మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్, లక్ష్మణుని విగ్రహాన్ని మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, హనుమంతుడు విగ్రహాన్ని మున్సిపల్ మాజీ చైర్మన్ అగ్గనూరు విశ్వం చేత పట్టుకుని భాజా భజంత్రీలతో ఊరేగింపుగా కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణ మహోత్సవన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రజలందరిపై శ్రీరాముని చల్లని ఆశీస్సులు ఉండాలని కోరారు. శ్రీరాముడు ధర్మ పరిపాలన, న్యాయం, సమానత్వం, మరియు ప్రజలకు సుఖసంతోషాలతో కూడిన ఆదర్శవంతమైన పాలన అందించాడు కాబట్టి రామరాజ్యం అని పేరు వచ్చిందని తెలిపారు. ప్రజలందరూ భక్తి మార్గంలో పయనించాలని, భక్తిశ్రద్ధలతో శ్రీరామ నవమి వేడుకలు జరుపుకోవాలని సూచించారు. శ్రీరామరక్ష సర్వ జగత్ రక్ష అని ప్రతి ఒక్కరూ శ్రీ రామ నామం తోటి చెడుని అశాంతిని నాశనం చేయాలని కోరారు. అనంతరం పలువురు దంపతులు వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మధ్య కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిపించారు. ఈ మహోత్సవానికి పట్టణం నుండే కాక చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేయడంతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. అనంతరం కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా భక్తుల కోసం చల్లని తాగు నీటిని దాతలు రోల్లు శ్రీనివాస్ గౌడ్, బొట్టు రమేష్, అన్నారం రవి గౌడ్, చైతన్య రెడ్డి, రవి ముదిరాజ్ అందజేశారు. కళ్యాణ మహోత్సవానికి సహకరించిన దాతలకు, భక్తులకు దేవలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, దేవాదాయ శాఖ ఈవో, మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నరసింహులు, జి.వసంతరావు, బాలానగర్ అనంతరెడ్డి, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, సుప్ప కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య. వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, కావలి కృష్ణయ్య, వెంకటేష్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, లింగమయ్య, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కడప టీడీపీలో మొదలైన ఆధిపత్య పోరు

### దాడులకు దారితీస్తున్న డివిజన్ ఇంచార్జి వ్యవహారం

కడప: కడప తెలుగు దేశం పార్టీలో ఆధిపత్య పోరు శృతి మించుతోంది. తాజాగా పరస్పర దాడులకు దారితీసింది. 4వ డివిజన్ పరిధిలో పాత టీడీపీ నేతలకి, వైసీపీ నుంచి వచ్చిన వలస నేతల వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. కర్రలతో దాడులు జరిగాయి. ఘటనలో టీడీపీ డివిజన్ ఇంచార్జి ఆవుల వెంకటేష్కు తీవ్ర గాయాలు అయ్యాయి. మూకుమ్మడిగా 20 మందిగా దాడి చేసినట్లు వెంకటేష్ అరోపణ. ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో ఒర్సు బాలకొండయ్య చెరాడు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి సమక్షంలో బాలకొండయ్య పార్టీ కండువా కప్పుకున్నాడు. అప్పటి నుంచి పాత నేతల మధ్య ఆధిపత్య పోరు ముదిరింది. మాట్లాడాలని పిలిచి 20 మంది తనపై కర్రలతో దాడి చేశారని వెంకటేష్ ఆరోపించాడు.

# మెడికల్ కాలేజీలో అంతుచిక్కని మరణాలు..

## ఏడాది తర్వాత ఓటీటీలోకి వచ్చేసిన హారర్ క్రైమ్ థ్రిల్లర్




సాధారణంగా థియేటర్లలో విడుదలైన సినిమాలు మూడు లేదా నాలుగు వారాల తర్వాత ఓటీటీలోకి వచ్చేస్తుంటాయి. కొన్ని బ్లాక్ బస్టర్ సినిమాలు అయితే ఐదు లేదా ఆరువారాలకు స్ట్రీమింగ్ కు వస్తుంటాయి. రవితేజ నటించిన భర్త మహాశయులకు విజ్ఞప్తి వంటి కొన్ని సినిమాలు రెండు నెలల తర్వాత ఓటీటీలో సందడి చేస్తుంటాయి. అయితే తెలుగు హారర్ థ్రిల్లర్ సినిమా మాత్రం ఏకంగా ఏడాది తర్వాత ఓటీటీలోకి వచ్చేసింది. గతేడాది ఫిబ్రవరిలో తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ అయిన ఈ చిత్రం ఆడియెన్స్ ను బాగా భయపెట్టింది. ముఖ్యంగా ఈ సినిమాలో డిఫరెంట్ శబ్దాలు, బీజీఎమ్ తో అందరినీ భయపెట్టారు. అలాగే ఇప్పటివరకు ఏ సినిమాలోనూ చూపించని సరికొత్త పాయింట్ ను ఇందులో చూపించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మున్నార్‌లోని ఒక మెడికల్ కళాశాల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. ఈ కాలేజీలో వరుస మరణాలు చోటు చేసుకుంటాయి. విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. అంతేకాదు మృతదేహాలపై చిత్ర విచిత్రమైన మార్కులు కనిపిస్తుంటాయి. దీంతో కాలేజీలో ఏదో ఉందని అందరూ అనుమానిస్తారు. అప్పుడే ఈ మిస్టరీని కనిపెట్టేందుకు రూబాన్ అనే ఒక ప్రొఫెషనల్ ఘోస్ట్ హంటర్ ను కాలేజీకి పిలిపిస్తారు. అతను కొన్ని సైంటిఫిక్ టూల్స్ ఉపయోగించి ఆత్మలను ట్రాక్ చేస్తాడు. అదే సమయంలో కాలేజీలో విద్యార్థుల మరణాల వెనక కొన్ని షాకింగ్ సీక్రెట్స్ ఉన్నాయని తెలుసుకుంటాడు. ఒక వింత శబ్దం వల్లనే స్టూడెంట్స్ చనిపోతున్నారని అర్థం చేసుకుంటాడు. ఇదే క్రమంలో కాలేజీ గత చరిత్ర గురించి తెలుసుకునే క్రమంలో షాకింగ్ నిజాలు వెలుగులోకి వస్తాయి.. 20 ఏళ్ల క్రితం ఇదే కాలేజీలో ఒక మ్యూజిక్ టీచర్ అనుమానాస్పదంగా చనిపోయిందని రుబాన్ తెలుసుకుంటారు. ఆమె మరణం వెనక కాలేజీ స్టాఫ్ ఉంటారని తెలుసుకుంటాడు. మరి రూబాన్ ఆ మ్యూజిక టీచర్ ఆత్మను ఎలా అడ్డుకున్నాడు? విద్యార్థుల వరుస మరణాలను ఎలా ఆపగలిగాడు? అసలు ఆ మ్యూజిక్ టీచర కథేంటి? చివరకు ఏమైంది? అన్నది తెలుసుకోవలంటే ఈ సినిమా చూడాల్సిందే.

# ఇక సారీలు చెప్పడం ఆపాలి

## ఇండస్ట్రీలో మహిళల పరిస్థితిపై సమంత సంచలన వ్యాఖ్యలు



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమంత, మహిళల స్థితిగతులపై తన మనసులోని భావాలను బహిరంగంగా వెల్లడించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తమ గుర్తింపు కోసం మహిళలు ప్రతిదానికీ రెట్టింపు కష్టపడాల్సి వస్తోంది అని పేర్కొంది. సినిమా రంగంలో మహిళలు ఎదుర్కొనే ఇబ్బందులను వివరంగా చెబుతూ, వారి పోరాటం ఎంత కఠినంగా ఉంటుందో వెల్లడించింది. సమాజంలో ఇతరులు సౌకర్యంగా ఉండటానికి మహిళలు తమ అభిప్రాయాలు, షెడ్యూళ్లను ఎప్పటికప్పుడు మార్చుకుంటూ ఉంటారని సమంత ఆవేదన వ్యక్తం చేసింది. తమ ఆశయాలను వదులుకుంటూ వెనక్కి తగ్గడం మహిళలకు అలవాటైపోయింది అని ఆమె అన్నారు. ఇంకా ముందుకు వెళ్లి, మహిళలు తమ త్యాగాలను కూడా గుర్తించకుండా జీవిస్తున్నారని సమంత పేర్కొంది. “తమ వ్యక్తిత్వాన్ని త్యాగం చేసి, ఇతరుల కోసం జీవించడం ఒక సాధారణ విషయంగా మారిపోయింది అని ఆమె అభిప్రాయపడింది. పురుషుల కంటే మహిళలు ఎక్కువగా క్షమాపణలు చెబుతారని చెప్పిన సమంత, ప్రతిదానికీ సారీ చెప్పడం ఇకనైనా ఆపాలి” అంటూ గట్టిగా పిలుపునిచ్చింది. మహిళలు తమ స్థానాన్ని అర్హతతో సంపాదించుకున్నారని, అందుకే ఎవరో ప్రశంసించినప్పుడు దాన్ని గర్వంగా స్వీకరించాలని సూచించింది. భవిష్యత్తుపై తన ఆశయాన్ని వ్యక్తం చేస్తూ, సినిమాలను ‘ఫీమేల్ లీడ్’ అంటూ ప్రత్యేకంగా ట్యాగ్ చేయాల్సిన అవసరం లేని రోజు రావాలని ఆమె ఆకాంక్షించింది. “మహిళా పాత్రలు కేవలం హీరోకు సపోర్ట్ చేసే స్థాయిలో కాకుండా, స్వతంత్రంగా నిలబడాలి” అని స్పష్టం చేసింది. షూటింగ్ సెట్స్‌లో భద్రతపై కూడా సమంత దృష్టి సారించింది. అది ఒక చర్చాంశం కాకుండా పరిశ్రమకు ప్రాథమిక ప్రమాణంగా మారాలని, ప్రతి మహిళా నటి సెట్‌లో సురక్షితంగా ఉన్నామనే భావనతో పని చేయాలని ఆమె పేర్కొంది.

## నెట్టింట సాయి పల్లవి పెళ్లి రూమర్స్ .. ఇప్పట్లో చేసుకునే ప్రసక్తే లేదంటున్న లేడీ పవర్ స్టార్

దక్షిణాది సినీ పరిశ్రమలో సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్టార్ హీరోయిన్ సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచారు. డ్యాన్స్ షోల నుంచి సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టి, తన టాలెంట్‌తో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. చిన్నప్పటి నుంచే నాట్యం, నటనపై ఆసక్తి ఉన్నప్పటికీ చదువును ప్రాధాన్యంగా తీసుకుని మెడికల్ డిగ్రీ పూర్తి చేసిన సాయి పల్లవి, ప్రేమమ్ సినిమాలో ‘మలర్ టీచర్’ పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరై, తన సహజ నటన, తెలంగాణ యాసతో కుర్రకారును మెస్మరైజ్ చేసింది. దీంతో ఆమెకు ‘లేడీ పవర్ స్టార్’ అనే ట్యాగ్ కూడా వచ్చింది.ప్రస్తుతం ఆమె కెరీర్ పీక్‌లో ఉంది. బాలీవుడ్‌లో జునైద్ ఖాన్ తో కలిసి ఓ సినిమాతో ఎంట్రీ ఇస్తుండగా, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ రామాయణం లో సీత పాత్ర పోషించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే తమిళంలో ధనుష్ సరసన కూడా ఓ భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. ఇదిలా ఉంటే, ఇటీవల ఆమె పెళ్లిపై వస్తున్న రూమర్లకు తానే స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఒక కార్యక్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ సాయి పల్లవి స్పష్టంగా తన అభిప్రాయం వెల్లడించింది. “ప్రస్తుతం నా పూర్తి దృష్టి కెరీర్‌పైనే ఉంది. పెళ్లి గురించి ఇప్పట్లో ఎలాంటి ఆలోచన లేదు. నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను” అని చెప్పి అందరికీ క్లారిటీ ఇచ్చింది.సాధారణంగా ఇలాంటి ప్రశ్నలకు స్టార్ హీరోయిన్లు ఊహించని సమాధానాలు ఇస్తుంటారు. కానీ సాయి పల్లవి మాత్రం ఎలాంటి సందేహాలకు తావు లేకుండా సూటిగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంది. ఇక ఆమె పెళ్లి విషయంపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఫ్యాన్స్ ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె పెళ్లి వార్త కోసం ఎదురుచూస్తున్నారు. ఏదేమైన పెళ్లి కంటే కెరీర్‌నే ప్రాధాన్యంగా తీసుకుంటూ ముందుకు సాగుతున్న సాయి పల్లవి నిర్ణయం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.

# సినిమా

# 7 రోజుల్లోనే 1000 కోట్లు..

## బాక్సాఫీస్‌ను కుదిపేస్తున్న ధురంధర్ 2 సునామీ!



భారతీయ సినీ చరిత్రలో అరుదైన రికార్డులు నమోదు చేస్తూ ధురంధర్ 2 బాక్సాఫీస్ వద్ద అద్భుత ప్రదర్శన కొనసాగిస్తోంది. విడుదలైన కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి, అత్యంత వేగంగా ఈ మార్క్‌ను అందుకున్న తొలి భారతీయ చిత్రంగా సంచలన రికార్డు సృష్టించింది. రిలీజ్‌కు ముందు నుంచే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉండగా, వాటిని మించి ప్రదర్శనతో ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. సాధారణంగా వీక్ డేస్‌లో సినిమాల వసూళ్లు తగ్గడం సహజం. కానీ ఈ సినిమా మాత్రం సోమవారం నుంచి బుధవారం వరకు కూడా అదే జోరును కొనసాగిస్తూ, కలెక్షన్ల వర్షం కురిపించడం విశేషం. గతంలో పుష్ప 2 హిందీ వెర్షన్ మొదటి వారంలో రూ.425 కోట్ల నెట్ వసూళ్లతో నెలకొల్పిన రికార్డును ‘ధురంధర్ 2’ అధిగమించింది. ఒకే భాషలో అత్యంత వేగంగా అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఇది కొత్త చరిత్ర రాసింది. తాజా లెక్కల ప్రకారం, వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరిన 10వ భారతీయ చిత్రంగా ఈ సినిమా నిలిచింది. కేవలం భారతదేశంలోనే తొలి వారం రోజుల్లో రూ.745 కోట్ల గ్రాస్ వసూలు చేయడం మరింత విశేషం. బాలీవుడ్‌లో ఇంత తక్కువ కాలంలో ఈ స్థాయి కలెక్షన్లు సాధించిన చిత్రం ఇదే కావడం గమనార్హం.ప్రస్తుతం భారతీయ బాక్సాఫీస్ వద్ద రూ.1471 కోట్ల గ్రాస్‌తో పుష్ప 2 టాప్ స్థానంలో కొనసాగుతోంది. అయితే ‘ధురంధర్ 2’ దూకుడు చూస్తుంటే ఆ రికార్డు ను బద్దలు కొట్టడం పెద్ద కష్టమేమీ కాదని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. హిందీతో పాటు దక్షిణాది భాషల్లో కూడా ఈ చిత్రం భారీ విజయాన్ని అందుకోవడంతో, మరో కొద్ది రోజుల్లోనే దేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా అవతరించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తానికి, ధురంధర్ 2 బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తున్న ఈ సునామీ, భారతీయ సినిమా మార్కెట్ పరిమితులను మరింత విస్తరించడమే కాకుండా, రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## గాయంతోనే సెట్స్‌లో అడుగుపెట్టిన రామ్ చరణ్..




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన అంకితభావంతో మరోసారి అభిమానుల ను ఆకట్టుకున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న స్పోర్ట్స్ డ్రామా ‘పెద్ది’ షూటింగ్ సమయంలో యాక్షన్ సీన్ చేస్తూ చరణ్‌కు గాయమైన సంగతి తెలిసిందే. ఆ గాయానికి చిన్న సర్జరీ కూడా జరిగినప్పటికీ, ఏమాత్రం విశ్రాంతి తీసుకోకుండా తిరిగి షూటింగ్‌లో పాల్గొనడం అందరి దృష్టిని ఆకర్షించింది. మార్చి 27న, తన పుట్టిన రోజు సందర్భంగా చరణ్ మళ్లీ సెట్స్‌లో కనిపించడం అభిమానులకు పెద్ద సర్ప్రైజ్ అయింది. కంటిపైన బ్యాండేజ్ ఉన్నప్పటికీ, ఆయన ముఖంలో ఎలాంటిఅసౌకర్యం కనిపించలేదు. అయ్యప్ప మాల దీక్షలో భాగంగా నల్లటి దుస్తులు, రుద్రాక్షలు ధరించి, జుట్టును ముడివేసుకుని కనిపించిన చరణ్, అభిమానులతో కలిసి ఉత్సాహంగా సెల్ఫీ వీడియో తీసుకున్నారు. ఆయనను చూడటానికి పెద్ద ఎత్తున చేరుకున్న అభిమా నులను నియంత్రించేందుకు సెక్యూరిటీ సిబ్బంది కాస్త ఇబ్బంది పడాల్సి వచ్చింది.ఈ సందర్భంగా అభిమానులు తమ ఆనందాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ, “మా కల నెరవేరింది” అంటూ పోస్టులు చేస్తున్నారు. సెట్స్ వద్ద అభిమానుల కోసం ప్రత్యేకంగా టెంట్ ఏర్పాటు చేసినట్లు కూడా తెలుస్తోంది. మార్చి 27న 41వ వసంతంలోకి అడుగుపెట్టిన చరణ్‌కు బర్త్‌డే విషెస్ చెప్పేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఇక గాయం విషయానికి వస్తే, యాక్షన్ సీన్ చిత్రీకరణలో భాగంగా చరణ్ ఎడమ కంటిపైన గాయమై నాలుగు కుట్లు పడినట్లు ఆయన టీమ్ వెల్లడించింది. అయితే, కంటికి పెద్ద ప్రమాదం ఏమీ లేదని, ఆయన పూర్తిగా సేఫ్‌గా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ ఘటనపై నిహారిక కొణిదెల కూడా స్పందించారు. తిరుపతిలో జరిగిన ఒక ప్రెస్ మీట్‌లో ఈ విషయం తెలిసి ఆమె ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. “ఇలా ఒక్కసారిగా చెప్పేస్తారా సార్?” అంటూ ఆమె ఆ క్షణంలో ఎమోషనల్‌గా స్పందించిన వీడియో వైరల్ అయింది.మరోవైపు, మెగాస్టార్ చిరంజీవి ఈ విషయంపై స్పందిస్తూ, చరణ్‌కు శస్త్రచికిత్స చేసిన డాక్టర్ సుధాకర్ ప్రసాద్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సరైన సమయంలో చేసిన నైపుణ్యంతో కూడిన చికిత్స వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైన గాయాన్ని లెక్కచేయకుండా షూటింగ్ కొనసాగిస్తూ, అభిమానులతో సమయం గడిపిన రామ్ చరణ్ మరోసారి తన డెడికేషన్‌ను నిరూపించారు.



